TGTEL/25/A3750

... నిజమే ...

నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 13 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . గురువారం 27 నవంబర్ 2025 వెల 4:00

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎరోస్పేస్ ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది

హైదరాబాద్ :విమానయాన రంగానికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో పార్క్‌లో ఫ్రెంచ్ దిగ్గజ సంస్థకు చెందిన సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీని ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. భారత ఏవియేషన్ రంగంలో ఇదో కీలక మలుపన్న మోదీ, సాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఫ్రెంచ్ దిగ్గజ సంస్థ సాఫ్రాన్ వాణిజ్య విమానాలకు శక్తినిచ్చే ఇంజిన్ల నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్ సౌకర్యాన్ని కల్పించనుంది.ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక గన్న సఫ్రాన్ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫెల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే %వీ%88 ఇంజిన్ల కోసం మరో ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని త్వరలో ఏర్పాటు చేయనుంది. ఇవాళ్టి నుంచి భారతదేశ విమానయాన రంగం కొత్త ఊపును సంతరించుకుంటుందన్న ప్రధాని సాఫ్రాన్ ఏర్పాటు చేసిన ఎమ్ఆర్ఓ కేంద్రం వల్ల భారతదేశాన్ని గ్లోబల్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ హబ్‌గా తీర్చిదిద్దడంలో తోడ్పడుతుందని పేర్కొన్నారు.ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది : సీఎం రేవంత్ రెడ్డి 'భారత్ విమానయాన రంగం వేగంగా విస్తరిస్తున్నందున మెయింటనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ రంగం-ఎమ్ఆర్ఓ అవసరం కూడా పెరుగుతోంది. మన దేశం 85 శాతం ఎమ్ఆర్ఓ పని దేశం వెలుపలే జరుగుతోంది. దీని వల్ల ఖర్చు పెరుగుతోంది.

ఎక్కువ సమయం పడుతోంది. విమానం చాలా రోజులు నేలపైనే ఉంటోంది. భారత్ వంటి విశాలమైన ఏవియేషన్ రంగానికి ఈ పరిస్థితి సరికాదు. అందుకే భారత ప్రభుత్వం దేశంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. సాఫ్రాన్ సంస్థ అంతర్జాతీయ శిక్షణ, భారతీయ సంస్థలతో కలిసి దేశంలో తయారు చేసే శ్రామిక శక్తి రాబోవు సంవత్సరాల్లో ఎమ్ఆర్ఓ ఎకోసిస్టమ్‌కు కొత్త దిశను నిర్దేశిస్తుంది" -నరేంద్ర మోదీ, ప్రధానమంత్రిసాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు : సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫ్రెంచ్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్‌ను ఎంచుకున్న సాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని, ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోందన్నారు. ఏవియేషన్‌కు చెందిన ఎన్నో సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో నెలకొన్నాయని, ఏవియేషన్, ఎరోస్పేస్‌కు చెందిన ఉన్నత నిపుణులు కూడా హైదరాబాద్ ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూర్ మధ్య వైమానిక, రక్షణ రంగ కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రధానిని సీఎం కోరారు."ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఈ కొత్త ఫెసిలిటీ తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన మైలురాయి. ఏరోస్పేస్, రక్షణ రంగంలో హైదరాబాద్ భారత్‌కు మేజర్ హబ్‌గా ఉంది. మా వద్ద 25 అతిపెద్ద అంతర్జాతీయ సంస్థలు, 1500 ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. మా ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎంఎస్ఎంఈ విధానం దేశంలోనే అత్యుత్తమంగా నిలిచాయి. అత్యంత సంక్లిష్టమైన, కచ్చితమైన ఇంజనీరింగ్ ప్రాజెక్టులకు తెలంగాణ ప్రథమ ఎంపికగా ఉంది. సాఫ్రాన్ వంటి భాగస్వామ్యులకు తెలంగాణ మద్దతు కొనసాగిస్తుంది. ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పిస్తుంది. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాన్ని ప్రోత్సహిస్తుంది"

అబ్బ సొత్తు అత్త సొమ్ము అన్నట్టుగా దానం చేస్తే

- బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు

భూములు ప్రజల సొత్తని.. అబ్బ సొత్తు అన్నట్టు, నీ అత్త సొమ్ము అన్నట్టు' దానం చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో మాల్స్, అపార్ట్‌మెంట్లు కట్టుకోవడానికి వీలుగా వేల కోట్ల రూపాయలు ఆయన అనుయాయులు సంపాదించుకునేందుకు వీలుగా హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీని తీసుకువచ్చారని కేటీఆర్ విమర్శించారు. వరంగల్‌లో కాకతీయ మెగా కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌ని సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరంగల్ ప్రజలు కూడా ఈ దుర్మార్గాన్ని ఆలోచించాలని రారు. . హైదరాబాద్ లోపల ఉండే కాలుష్య కారక పరిశ్రమలను, ముఖ్యంగా ఫార్మా ఇండస్ట్రీని తరలించడానికి కేసీఆర్ ఫార్మా సిటీని ఏర్పాటు చేశారన్నారు.కొత్త టెక్నాలజీతో, కొత్త ప్రాంతంలో కాలుష్యం రాకుండా, ఉన్న కాలుష్యాన్ని అరికడుతూ, వాటిని తరలించి, ఇక్కడ ఉండే ల్యాండ్‌ను అవసరమైతే 50శాతం తిరిగి గవర్నమెంట్ తీసుకోవాలనేది గత ప్రభుత్వం ఆలోచన అంటూ గుర్తుచేశారు. ఈ ప్రభుత్వ ఆలోచన ఏంది? ఫ్యూచర్ సిటీని రియల్ ఎస్టేట్ పేరిట అమ్ముకోవాలా? ఇక్కడ ఉన్న 9,300 ఎకరాలు కూడా అమ్ముకోవాలా రెండు చోట్లా లక్షల కోట్లు సంపాదించి రాహుల్ గాంధీకి తెలంగాణను ఏటీఎం-పేటీఎంగా మారుస్తూ.. 5 లక్షల కోట్ల కుంభకోణం ద్వారా వచ్చే 20-25 ఏళ్లకు వారి ముని మనుమలకు కూడా ఆస్తిని ఆర్జించి పెట్టాలనేది రేవంత్ రెడ్డి ఆలోచన అన్నారు. గత ప్రభుత్వాలు ప్రజల నుంచి తీసుకున్న భూములను 'నీ అబ్బ సొత్తు అన్నట్టు, నీ అత్త సొమ్ము అన్నట్టు' నువ్వు దానం చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని.. ఈ మోసాన్ని అడ్డుకోవడానికి ఒక కార్యాచరణ రూపొందిస్తాం, తప్పకుండా పోరాటం చేస్తామన్నారు. వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకపోతే కచ్చితంగా ఒక పెద్ద పోరాటానికి శ్రీకారం చుడుతామన్నారు.

రాజ్యాంగ విధులే ప్రజాస్వామ్యానికి పునాదులు

న్యూ ఢిల్లీ :రాజ్యాంగ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని దేశ పౌరులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. పౌరుల రాజ్యాంగ విధులే బలమైన ప్రజాస్వామ్యానికి పునాదులని ఆయన చెప్పారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు సందేశమిస్తూ ప్రధాని మోదీ ఓ బహిరంగ లేఖను విడుదల చేశారు. ఓటుహక్కును వినియో గించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు.తొలిసారి ఓటుహక్కును పొందిన 18 ఏళ్ల యువతను సత్కరిస్తూ పాఠశాలలు, కాలేజీల్లో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించాలని మోదీ పిలుపునిచ్చారు. బాధ్యతలను నిర్వర్తించే వైఖరి నుంచే హక్కుల ప్రవాహం జరుగుతుందని మహాత్మా గాంధీ విశ్వసించారని తెలిపారు. ప్రజలంతా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తేనే సామాజిక, ఆర్థిక వికాసానికి పునాదులు పడతాయని భారత జాతిపిత చెప్పేవారని గుర్తుచేశారు.డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, బీఆర్ అంబేద్కర్ వంటి ఎంతోమంది మహానుభావులు భారత రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించారని మోదీ కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్, బిర్సా ముండా, మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు ఎనలేనివన్నారు. ఆ మహోన్నతులను తలచు కోగానే రాజ్యాంగ విధులు గుర్తుకొస్తాయని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏలో ప్రత్యేకంగా ప్రాథమిక విధుల ప్రస్తావన ఉందని ప్రధాని చెప్పారు. సమష్టిగా సామాజిక, ఆర్థిక వికాసాన్ని సాధించే మార్గాలపై ఈ విధులు దిశానిర్దేశం చేస్తాయన్నారు.విధులు సక్రమంగా నిర్వర్తిస్తేనే హక్కులు ఏర్పడతాయి!పౌరులంతా ఎవరి విధులను వారు సక్రమంగా నిర్వర్తిస్తేనే సమాజంలో హక్కులు ఏర్పడతాయని గాంధీజీ



చెప్పేవారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వికసిత భారత్ దిశగా దేశం పయనిస్తున్న ఈ తరుణంలో విధులను నిర్వర్తించడానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని దేశ ప్రజలకు ఆయన సూచించారు. ఇప్పుడు భారత ప్రభుత్వం రూపొందిస్తున్న విధానాలు, తీసుకుంటున్న నిర్ణయాలు రాబోయే తరాల జీవితాలను మారుస్తాయన్నారు. దేశం మనకు చాలా ఇచ్చిందనే ఆలోచన వస్తే, ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా, స్వచ్ఛందంగా విధులను నిర్వర్తించేందుకు సిద్ధమైపోతారని మోదీ పేర్కొన్నారు. మన ప్రతీ చర్య, ప్రతీ నిర్ణయం దేశ లక్ష్యాలు, ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, తద్వారా భారత రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను నెరవేర్చాలని కోరారు.సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చొరవ, దార్శనికత వల్లే భారతదేశ రాజకీయ ఏకీకరణ సాధ్యమైందని మోదీ అన్నారు. ఆయన స్ఫూర్తితోనే సాహసోపేతంగా ఆర్టికల్ 370, 35ఏలను రద్దు చేశామన్నారు. ఇప్పుడు జమ్మూకశ్మీరులోనూ రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు అవుతోందన్నారు. మహిళలు, అణగారిన వర్గాల ప్రజలకూ రాజ్యాంగ హక్కులు దక్కేలా చేస్తున్నామని మోదీ తెలిపారు.

టెట్

దరఖాస్తుదారులకు ఎడిట్ ఆప్షన్

హైదరాబాద్: తెలంగాణ టెట్-2026కు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎడిట్ ఆప్షన్‌కు అధికారులు అవకాశం కల్పించారు. ఈనెల 25నుంచి డిసెంబర్ 1వరకు ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను సరిచేసుకోవడానికి 'ఎడిట్' ఆప్షన్ ద్వారా అవకాశం కల్పించారు.ఈ మేరకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఫీజు చెల్లింపును ఈనెల 29వరకు గడువు విధించినట్టు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మంగళవారం తెలిపారు. దరఖాస్తు, ఎడిట్ ఆప్షన్ వంటి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలి ఆయన సూచించారు.

మాక్ అసెంబ్లీ అద్భుతం విద్యార్థులు అదరగొట్టారు

అమరావతి, నవంబరు 26 : మాక్ అసెంబ్లీ అద్భుతమని.. విద్యార్థులు అదరగొ ట్టారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో (బుధవారం) మాక్ అసెంబ్లీ నిర్వహించారు. పాలక, ప్రతిపక్ష సభ్యుల రూల్స్‌ను విద్యార్థులు ప్రదర్శించారు. మాక్ అసెంబ్లీలో సమకా లీన రాజకీయ అంశాలపై ఆసక్తికర చర్చ జరిగింది.

సభ్యుల మధ్య వాదోపవాదాలతో రక్తికట్టింది మాక్ అసెంబ్లీ. విద్యార్థుల మాక్ అసెంబ్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాక్ అసెంబ్లీని ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.జాతీయ రాజ్యాంగ దినోత్సవమని.. అందరికీ బాధ్యత రావాలని, చైతన్యం కావాలని సూచించారు. రాజ్యాంగంలోని 15వ పేజీలో పిల్లల గురించి వివరించారని పేర్కొన్నారు. తాను బ్రిలియంట్ స్టూడెంట్ కాదని.. అయితే ఏ పనిచేసినా పద్ధతి ప్రకారం చేశానని చెప్పుకొచ్చారు. అప్పట్లో తాను చదివిన యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ పిలిచారని.. యూనివర్సిటీ లెక్చరర్‌గా చేరాలని తనను అడిగారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను మంత్రిని అయ్యానని వివరించారు. మాక్ అసెంబ్లీలో పిల్లలు చాలా బాగా చేశారని ప్రశంసించారు.తాను మొదటిసారి ఎమ్మెల్యేను అయిన సందర్భంలో కాస్త తడబాటుకు గురయ్యానని గుర్తుచేశారు. అయితే మాక్ అసెంబ్లీలో పిల్లలు మాత్రం ఎలాంటి తడబాటు లేకుండా బాగా సభను నిర్వహించారని కొనియాడారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక దేశం ఇండియానే అని చెప్పుకొచ్చారు. విజన్ ఉంటే సరిపోదు.. దాన్ని అమలు చేయడం ముఖ్యమని తెలిపారు. నిరంతరం శ్రమ చేస్తేనే అనుకున్నది సాధించగలమని పేర్కొన్నారు. సరైన నిర్ణయాలు తీసుకుంటేనే ఏదైనా సాధించగలమని వివరించారు. చాలామంది హక్కులపైనే మాట్లాడతారని.. బాధ్యతలపై మాట్లాడరని అన్నారు. అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే కష్టపడాల్సిందేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

న్యూ ఢిల్లీ :భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగమని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. దిల్లీ సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వంలో రాజ్యాంగ దినోత్సవం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ పాల్గొన్న ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కీలక ప్రసంగం చేశారు. ప్రజల స్వాభిమానాన్ని కాపాడే ఎన్నో హక్కులను రాజ్యాంగం ఇచ్చిందన్నారు. రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందన్నారు.దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగమే మార్గదర్శి అని రాష్ట్రపతి స్పష్టం చేశారు. శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా రాజ్యాంగానికి లోబడి ఉన్నామన్నారు. రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని,రాష్ట్రపతి చెప్పారు. భారత్ త్వరలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని, ఆర్థిక ఏకీకరణలో భాగంగా జీఎస్టీ తీసుకువచ్చామన్నారు.

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ, నవంబర్ 26: న్యూఢిల్లీ, నవంబర్ 26: ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సందర్భంగా తీసుకున్న పలు కీలక నిర్ణయాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు రేర్ ఎర్త్ మ్యాగ్నెట్ ప్రొడక్షన్ కు రూ.7,280 కోట్లు కేటాయించిందని తెలిపారు. పుణె నగరంలో మెట్రో రైలు పొడిగింపునకు రూ.9,858 కోట్లు కేటాయించిందని వివరించారు. దేవభూమి ద్వారక - కర్నాలస్ రైల్వే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. అందుకు రూ.1,457 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. బద్లాపూర్ - కర్జాత్ థర్డ్, ఫోర్త్ రైల్వే పనులకు సైతం అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు.

బీసీలకు మోసం జరుగుతుంటే బీఆర్ఎస్ నుంచి నో రియాక్షన్

హైదరాబాద్, నవంబర్ 26: అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలం గాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో..అన్ రిజర్వు డు స్థానాల్లో అన్ని చోట్లా నామినేషన్లు వేయాలని బీసీలకు ఆమె సూచించారు. 42 శాతం రిజర్వేషన్లలో ప్రధాన దోషి బీజేపీ అని ఆరోపించారు. బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్లే చెబుతున్నారన్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

- బిఆర్ఎస్వి విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు డి శేఖర్

కొల్లాపూర్, నవంబర్ 26(నిజాయితి) :

బుధవారం కొల్లాపూర్ పీజీ కళాశాల లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్‌దేశంలో ముందుకొస్తున్న విద్వేష రాజకీయాలు పౌరుల వ్యక్తిగత మత స్వేచ్ఛను , భావ ప్రకటనా స్వాతంత్ర్యాన్ని , సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తున్నాయని బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి.శేఖర్ అన్నారు. బిఆర్ఎస్వి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా డి.శేఖర్ మాట్లాడుతూ నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగం ఆమోదం పొందిందని , ఆ రోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో రాజ్యాంగ మౌలిక స్వరూపాలైన లౌకిక , ప్రజాస్వామ్యిక , గణతంత్ర విలువలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం

చేశారు. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైనా ఉందని అన్నారు. మతోన్మాదం నుండి దేశాన్ని , దేశ ప్రజలను రక్షించుకోవాలని తెలిపారు. దీనికి రాజ్యాంగం నుంచి స్ఫూర్తి పొందాలని కోరారు మత విద్వేషాల వలన దేశం పెద్ద ఎత్తున నష్టపోతుందని అది దేశ ప్రజలను మధ్యయుగాల కాలానికి తీసుకువెళ్తుందని అన్నారు. కావున మతాలకు అతీతంగా ప్రజలంతా రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ లౌకిక ప్రజాస్వామ్యిక వాతావరణాన్ని మరింత ఉన్నత స్థితికి తీసుకువెళ్ళాలని కోరారు. ఈ పనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు విద్యార్థులు భారత రాజ్యాంగ ఆలోచన విధానాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి విద్యార్థి సంఘం నాయకులు జయ సాయి రాము స్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పైనుండి జారిపడి మృత్యువాత పడిన దినసరి కూలి

నాగర్‌కర్నూల్, నవంబర్ 19 (నిజాయతి) :

అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ ఇంజన్ పైనుండి జారిపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని మల్కాపూర్ గేట్ వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామానికి చెందిన వలి అనే ఇసుక వ్యాపారి అక్రమంగా ఫిల్టర్ ఇసుక తయారీ చేస్తున్నాడు. అందుకు అవసరమయ్యే మట్టిని కొంతమంది కూలీల చేత మల్కాపూర్ గ్రామ శివారు నుంచి ట్రాక్టర్ పై అక్రమంగా తరలిస్తున్నాడు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా దేవరకొండ మండల ప్రాంతానికి చెందిన వ్యక్తి ఇక్కడికి వచ్చి దినసరి కూలీగా పని చేస్తూ ట్రాక్టర్‌తో మట్టిని తరలించే క్రమంలో డ్రైవర్ పక్కన ఇంజన్ పై కూర్చుని అతి వేగం కారణంగా అదుపుతప్పి కింద పడడంతో అదే ట్రాక్టర్ వెనక టైరు కింద నలిగి అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు ట్రాక్టర్‌ని తాడూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన జరిగిన వెంటనే ఈ మట్టి తరలింపులో ఉన్న మరో ఆరు ట్రాక్టర్లు అక్కడి నుంచి మెల్లగా జారుకున్నట్లు స్థానికులు తెలిపారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఎస్పీ అభ్యర్థులను గెలిపించండి

- జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్.

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 (నిజాయతి) :బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఇ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బిఎస్పీ శ్రేణులు సర్పంచ్, వార్డ్ మెంబెర్స్ గా పోటీ చేయాలనీ పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం వలన బహుజనులకు ఓటు హక్కు, ఎన్నికల్లో నిలబడే హక్కులు వచ్చాయని అన్నారు. ఎన్నికలు 5 ఏండ్లకు ఒకసారి వస్తాయని, యి అవకాశాన్ని బిఎస్పీ పార్టీలో ఉన్న యువత సద్వినియోగం చేసుకుని బరిలో నిలిచి గెలవాలని ఆకాంక్షించారు. డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు భయపడి ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉండొద్దని

అన్నారు. గెలిస్తే చరిత్ర – ఓడితే అనుభవం వస్తుందని అందుకే నిలిచి గెలవాలని బిఎస్పీ శ్రేణులను కోరారు. అట్లాగే జిల్లా ప్రజలకు బిఎస్పీ పార్టీనీ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల కోసం బిఎస్పీ నిరంతరం పోరాడుతుందని కులం, మతం, ప్రాంతం లాంటి బేధాలు లేవని వివరించారు. న్యాయం వైపు ఉండి, న్యాయం కోసం బిఎస్పీ పార్టీ పాటుపడుతుందని స్పష్టం చేశారు. అందుకే బిఎస్పీ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలనీ పిలుపునిచ్చారు. ఇ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జోనల్ ఇంచార్జ్ పృథ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ సి.కళ్యాణ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష ముదిరాజ్, బిఎస్పీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కూసునూర్ శ్రీను, అసెంబ్లీ అధ్యక్షులు మడుపు నాగేష్, ఈసీ మెంబర్ నాగరాజు, తెల్కపల్లి మండల అధ్యక్షులు బాలనాగులు, మధు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 (నిజాయతి) : ఇటీవలే నాగర్ కర్నూల్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. జిల్లాలో మూడు విడతల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై విస్తృత చర్చిం చారు. శాంతిభద్రతల పరిరక్షణ,

నేరాల నియంత్రణ, ప్రజల రక్షణ చర్యల అమలు వంటి అంశాలపై సమావేశం నిర్వహించడానికి పూనుకున్నా ప్రజా సేవల సమన్వయంపై కలెక్టర్%-%ఎస్పీ చర్చించారు.2015 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన పాటిల్, హైదరాబాద్ సీఐడి డీసీపీగా పనిచేసి ఇక్కడికి ఎస్పీ తెలిపారు.కొత్త ఎస్పీకి కలెక్టర్ బాదావత్ సంతోష్ శుభాకాంక్షలు తెలియజేశారు..

ఎన్నికల నిర్వహనకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను పకడ్బందిగా పూర్తి చేశాము

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 (నిజాయతి) :

1.టి పోల్ రాష్ట్ర ఎన్నికల యాప్లో జిల్లా ఎన్నికల సమగ్ర సమాచారం పొందుపరిచాం,2.జిల్లా కలెక్టరేట్ లో ఎన్నికల కంట్రోలర్ ఏర్పాటు 08540 230230, జిల్లాలో 3.గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాం, నాగర్‌కర్నూల్ జిల్లాలో సర్పంచ్, వార్డు మెంబర్లు ఎన్నికల సంబంధించిన మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తెలిపారు. 20 మండలాల్లోని 460 గ్రామపంచాయతీలు, గ్రామాల్లోని 4102 వార్డులకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరాలను వెల్లడించారు.ఈ మేరకు బుధవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పైన అదనపు కలెక్టర్ దేవ సహాయం జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, ఊర్కొండ, వెల్దండ, వంగూరు, తాడూరు తెలకపల్లి ఆరు మండలాల్లో 151 గ్రామపంచాయతీల్లో సర్పంచ్, 1326 వార్డు మెంబర్లకు డిసెంబర్ 11న తొలి విడత ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుందని, అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్, ఆ తర్వాత ఫలితాల ప్రకటన ఉంటుంది. ఒక దశకు మరో దశకు మధ్య

రెండు రోజుల తేడా ఉంటుందని, మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. నిన్నటి సాయంత్రం నుంచే జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు.ఈ నెల 27వ తేదీ రేపు గురువారం నుంచి మొదటి దశ ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం కానున్నాయని అందుకు కావలసిన అన్ని రకాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. అలాగే 30వ తేదీన రెండో దశ, డిసెంబర్ 3న మూడో దశ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. మూడు విడుతల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. ఎన్నికల కౌంటింగ్ ఫేజ్‌ల వారీగా పోలింగ్ రోజే ఉంటుందన్నారు.నాగర్ కర్నూలు జిల్లాలో 6,47,342 మంది గ్రామీణ ఓటర్లు ఉన్నారని, అందులో 324315 మహిళా ఓటర్లు, 323016 మంది ఓటర్లు, ఇతరులు 11 మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని కలెక్టర్ చెప్పారు.జిల్లాలోని ఓటర్లంతా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అమలుపరచనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని కల్వకుర్తి, అమ్రాబాద్, బిజినపల్లి మండలాల పరిధిలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రేపటి నుంచి జిల్లాలో ఎన్నికల బృందాలు పర్యవేక్షణ కొనసాగించనున్నారని, 50 వేల కంటే ఎక్కువగా నగదును రవాణా చేసే వ్యక్తులు పూర్తి ఆధారాలతో వెళ్లాలని, జిల్లాలో రైతులు ధాన్యం అమ్మకాలు కొనసాగుతున్నందున ముఖ్యంగా రైతులు తమ నగదును తరలించేటప్పుడు పూర్తి ఆధారాలు తమ దగ్గర ఉంచుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఎక్కడైనా ఎన్నికల బృందాలు డబ్బును సీజ్ చేస్తే కలెక్టరేట్లో ప్రతిరోజు ఉదయం 11 గంటలకు ఆధారాలు సమర్పించిన వారికి డబ్బులు తిరిగి అందజేసేలా ఏర్పాటులు చేశామని కలెక్టర్ చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు స్టేజి వన్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ప్రక్రియను స్వీకరిస్తారని, స్టేజి టు రిటర్నింగ్ అధికారులు ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారని అందుకు కావలసిన శిక్షణ తరగతులను ఇదివరకే అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని టి పోల్ రాష్ట్ర ఎన్నికల యాప్ లో పొందుపరచడం జరిగిందని ఎవరైనా చూసుకునే వెసులుబాటు ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా జరిగేలా పాత్రికేయులు తమ మాధ్యమాల ద్వారా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ మీడియాకు విజ్ఞప్తి చేశారు.ఈ మీడియా సమావేశంలో ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ ఆధేశాల మేరకు తక్షణం తనిఖీలు చేపట్టిన నాగర్‌కర్నూల్, కల్వకుర్తి సిఐలు, తెల్కపల్లి ఎస్ఐ

వాహన తనిఖీలను పటిష్టంగా నిర్వహించాలని

- ఎస్పి డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశం

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 (నిజాయతి)

:తెలంగాణ జిల్లాల్లో ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిన ప్రస్తుత సందర్భంలో జిల్లాలో ఉన్న అన్ని పోలీస్టేషన్‌ల పరిధిలోని అన్ని చెక్‌పాయింట్లలో బందోబస్తు పెంచాలని, అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిం చాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ బుధవారం జిల్లా పోలీస్ అధికారులను



ఆధేశించారు. నోటిఫికేషన్ సమయంలో ఏ విధమైన అప్ర మత్తత ప్రదర్శించాలనే విషయాల ఆయన ఈ సందర్భంగా అధికారులకు దిశా నిర్ధేశం చేశారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

గద్వాల, నవంబర్ 26(నిజాయితి) జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రాజ్యాంగం ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ డి. ఉదయ నాయక్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు రాజ్యాంగంలోని మౌలిక హక్కులు, మౌలిక కర్తవ్యాలు, సెక్షన్లు మరియు వివిధ ఆర్టికల్స్ గురించి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, ప్రతి పౌరుడి నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే శక్తివంతమైన మార్గదర్శక గ్రంథమని చెప్పారు. ముఖ్యంగా %బాబూ% చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం వంటి చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, చిన్నారుల రక్షణ మరియు మహిళా భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్లు వి. రాజేందర్, బి. శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణోత్సవం

- పల్లకి సేవ అభిషేకాలు. భక్తులకు అన్నప్రసాద పంపిణీ..

- భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు..

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 (నిజాయతి) :

బుధవారం జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ వినోభ నగర్ కాలనీలో గల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్యం షష్టి సందర్భంగా బుధవారం నాడు ఆలయ ఆవరణలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం వేద బ్రాహ్మ ణులచే వేదమంత్రోచరణాల మధ్య వైభవంగా కళ్యాణోత్సవం, అభిషేకం ఊరేగింపు జరిగినది.ఆలయ ప్రధాన అర్చకులు నర్వ వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ బుధవారం నాడు ఉదయం శ్రీవల్లి, దేవసేన, సుబ్రహ్మణ్యస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలు ఆలయ ధర్మకర్త భూదానం సుబ్బారావు గారి ఇంటి నుండి పల్లకి సేవలో ఊరేగింపుగా ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో చేశారు.శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మహిళా కోలాట బృంద

సభ్యులతో,భక్తుల కోలాటాలతో పల్లకి సేవ ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అభిజిత్ లగ్న సమయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, వివిధకైం కర్యాలు, యజ్ఞోపవీతం ,కన్యాదానం,గోత్ర ప్రవర ఉచ్చరణ, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, వడిబియ్యం నిర్వహించి సామూహిక వడి బియ్యం కార్యక్రమం శాస్త్రోక్తంగా వేద పండితులు నర్వ శివవరప్రసాద్ శర్మ నిర్వహించారు. ఎ సర్పదోషం,కుజదోషం, రాహు కేతు ల దోష నివారణ, వివాహదోషం,సంతాన దోషం నివృత్తికి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని వీక్షించిన, జరిపించిన,దోష నివారణ జరిగి విశేష ఫలితం భక్తులకు అందుతున్నట్లు ఆయన తెలిపారు. కళ్యాణోత్సవం అనంతరం మహిళలు సామూహిక వడి బియ్యాలు ,భక్తులకు తలంబ్రాల పంపిణీ తో పాటు తీర్థప్రసాదాలు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన సామూహిక భోజనాలు పాల్గొన్న భక్తులు స్వీకరించారు. పల్లకి సేవ ను చంద్రకల్ చిడుతల భజన బృందం, మహిళా కోలాట సభ్యులు కోలాటాలతో స్వాగతించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్త భూదాన సుబ్బారావు కుటుంబ సభ్యులు, సహాయ అర్చకులు నర్వ వరప్రసాద్ శర్మ,భారతి, విజయ్ కుమార్,జి.వి, రామక్రిష్ణ ,,రామన్ గౌడ్, రాతగ్నా ,లలిత , ఆలయకమిటీ సభ్యులు,భజన మండలి సభ్యులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
గురువారం, నవంబర్ 27, 2025

నాసిరకం బీటీ రోడ్డు నిర్మాణం పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆగ్రహం

- కాంట్రాక్టర్, క్వాలిటీ ఇన్చార్జిలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు ఎమ్మెల్యే లేఖ

జడ్చర్ల, నవంబర్ 26(నిజాయితి)

బాలానగర్ మండలంలోని బోడగుట్ట తండా నుంచి దేవుని గుట్ట తండా వరకు నిర్మించిన 1 కిలోమీటర్ బీటీ రోడ్ ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసీరకంతో నిర్మించడానికి కారణమైన కాంట్రాక్టర్, ఈ రోడ్డు నాణ్యతను ధ్రువీకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కోరారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు లేఖ రాశారు. దేవునిగుట్ట తండా లో వేసిన బీటీ రోడ్డు ఒక రోజుకే గుంతలు పడిపోవడం, చేతితో లాగితే రోడ్డుపై వేసిన బీటీ పెళ్లపెల్లలుగా రావడం, బీటీ కింద కంకర వేసిన ఆనవాళ్లు కనిపించకపోవడంతో ఈ రోడ్డు నిర్మాణం విషయంగా తాండా ప్రజలు ఆందోళన వ్యక్తం

చేయడం, అది కాస్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో గతంలోనే ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రంగా స్పందించి నాసిరకంగా వేసిన కొత్త బీటీ రోడ్ మొత్తాన్ని తీసివేసి దాని స్థానంలో పూర్తి నాణ్యత ప్రమాణంతో కొత్త రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించడం ఈ మేరకు అధికారులు నాసిరకంగా వేసిన రోడ్డు మొత్తాన్ని తీసివేయడం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అనిరుద్ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్ కి లేఖ రాశారు.ఈ నాసిరకం రోడ్డు కారణంగా ప్రభుత్వం అప్రదృష్ట పాలయిందని ప్రజాధనం వృథా అయిందని పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణంలో బీటీ కింద వేయాల్సిన కంకర లేకపోవడం, కంకర వేయకుండానే రోడ్డు వేయడం తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం అని అభిప్రాయపడ్డారు. ఈ నాసిరకం రోడ్డు నిర్మాణానికి కారణమైన కాంట్రాక్టర్, పర్యవేక్షించిన అధికారులు, నాణ్యతను ధ్రువీకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

అచ్చంపేట, నవంబర్ 26(నిజాయితి)

జాతీయ రాజ్యాంగ దనోత్సవాన్ని అచ్చంపేటలో ఘనంగా నిర్వహించారు. అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అబేద్కర్ మనకు ప్రత్యక్ష దేవుడని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. రాజ్యాంగ ఫలాలు అందక పోతే నేను రిజర్వుడు స్థానం నుండి ఎమ్మెల్యేగా ప్రాతినత్యం వహించగలిగే వాడిని కాదని గుర్తు చేసుకున్నారు. భారతీయ జనతా పార్టీ నుండి మరోసారి అసెంబ్లీకి వెళ్లి రాజ్యాంగ ఫలాల అనుభూతిని పొందాలనుకుంటున్నాని మీ అందరి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని నేను మీ వెంటే ఉంటానని హాజరైన అశేష బిజేపి కార్యకర్తలను ఉద్దేశించి ఆయన గద్గద స్వరంతో మాట్లాడారు. రాజ్యాంగ రక్షణ కొరకు కలిసికట్టుగా పాటుపడాలని పిలుపునిచ్చారు.

వివిధ మండలాల తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

అచ్చంపేట, నవంబర్ 26(నిజాయితి)

బుధవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని వనవాసి సేవ ప్రకల్ప ఆవాసం నందు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) అచ్చంపేట డివిజన్ లోని ఐదు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అచ్చంపేట అధ్యక్షులుగా గోవర్ధన్ పిఎస్ నడింపల్లి, ప్రధాన కార్యదర్శిగా శివ యుపిఎస్ చౌటపల్లి, అమ్రాబాద్ మండల అధ్యక్షులుగా భరత్ పిఎస్ జంగంరెడ్డిపల్లి, ప్రధాన కార్యదర్శులుగా భాస్కర్ యుపిఎస్ వెంకటేశ్వర్లబావి, బల్మూర్ అధ్యక్షులుగా రమేష్ రాథోడ్ పిఎస్ బల్మూర్, ప్రధాన కార్యదర్శులుగా లోకేష్ పీఎస్ గోదల్, లింగాల అధ్యక్షులుగా సతీష్ కుమార్ యుపిఎస్ చెన్నంపల్లి, ప్రధాన కార్యదర్శిగా మంద రమేష్ జెడ్పిహెచ్ఎస్ లింగాల మరియు ఉప్పునుంతల అధ్యక్షులుగా రాజేష్ పిఎస్ కంసానిపల్లి, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్ పిఎస్ పెద్దాపూర్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ తపస్ విద్యారంగ సమస్యలపై పోరాడుతూనే విద్యార్థులలో జాతీయ భావన మరియు నైతిక విలువలను పెంపొందించే విధంగా కృషి చేస్తుందని, నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులందరికీ అభినందనలు తెలియజేస్తూ సంఘ అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. జిల్లా ఎన్నికల పరిశీలకులుగా బాలరాజు గారు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్లో గల ఆయామండలాల తపస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డును

- సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా లేబర్ అధికారి %జీ%.రాజ్ కుమార్

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 (నిజాయతి) : భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డు సదుపాయాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా లేబర్ ఆఫీసర్ .రాజ్ కుమార్ కోరారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో భవనిర్మాణ కార్మికులకు నిర్వహించిన కార్మికుల వెల్ఫేర్ బోర్డు పథకాల గురించి అవగాహన సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన కార్మికుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు జిల్లా అధ్యక్షులు టి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా లేబర్ అధికారి %జీ%. రాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న వెల్ఫేర్ బోర్డులోని కొన్ని నిబంధనలు సడలించి గతంలో ప్రమాదవశాత్తు కార్మికుడు చనిపోతే ఆరు లక్షల 30 వేల మాత్రమే ఇన్సూరెన్స్ వచ్చేది సడలించిన నిబంధనల ఆధారంగా ఈరోజు ప్రమాదవశాత్తు కార్మికులు చనిపోతే ఆరు లక్షల 30000 నుండి పది లక్షలకు పెంచడం జరిగింది గతంలో సహజ మరణానికి లక్ష 30000 ఉంటే ఈరోజు రెండు లక్షలకు పెంచడం జరిగింది అంగవైకల్యం చెందితే ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది దీంతోపాటు ఇన్సూరెన్స్ కార్డు ఉన్న ప్రతి కార్మిక కుటుంబానికి రెండు పెళ్లిళ్లకు 30, 30 వేలు రెండు డెలివరీలకు 330000 చేయూతనిచ్చేటట్లు వెల్ఫేర్ బోర్డులో ఉన్నది 18 ఏళ్లు నిండిన 59 సంవత్సరాలు లోపు ఉన్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ఈ ఇన్సూరెన్స్ కార్డు పొందాలని సూచించారు ఇన్సూరెన్స్ కార్డు కోసం మధ్యత లారీలను పైరవీకాలను ఆశ్రయించవద్దని నేరుగా జిల్లా లేబర్ కార్యాలయానికి వచ్చి లేబర్ కార్డు పొందే విధానం తెలుసుకొని నేరుగా కార్మికులే లేబర్ కార్డు పొందవచ్చు గతంలో రెన్యువల్ కాకుండా ల్యాబ్స్ అయినటువంటి ఇన్సూరెన్స్ కార్డులకు కూడా ఆఫీస్ దగ్గర సహకారం తీసుకొని రెన్యువల్ చేయించుకోవచ్చు బహనిర్మాణ కార్మికుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పెడుతున్నానని దీనిని జిల్లాలో ఉన్నటువంటి లక్షలాదిమంది భవనిర్మాణ కార్మికులు ఉపయోగించుకోగలరు కార్మికులను కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ కల్వకుర్తి లేబర్ ఆఫీసర్ భవన నిర్మాణ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు కానాపురం సత్యం టౌన్ గౌరవ అధ్యక్షులు గట్టు శ్రీను ఆనందు రఘు సిమయ్య జానకి రాముడు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంతో అందరికి సమాన హక్కులు

హనుమకొండ, నవంబర్ 26 : భారత రాజ్యాంగంతో అందరికి సమాన హక్కులు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన మహత్తర పత్రమని బీసీ ఇంటలెక్చువల్స్‌ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేశ్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కుని బీసీ ఇంటెలెక్చువల్స్‌ఫోరం ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ సంఘాల సహకారంతో సాంవిధాన్ దినోత్సవ వేడుకలను హనుమకొం డలోని కూరపాటి హాస్పిటల్స్??లో నిర్వహిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సాంవిధాన పీఠికను చదివి, రాజ్యాంగ విలువలను కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం సామాజిక న్యాయం, సమాన అవకాశాల దిశగా దేశాన్ని నడిపే శక్తి, రాజ్యాంగం ప్రసాదించిన 'ఓటు' అనే శక్తివంతమైన ఆయుధాన్ని వినియోగించుకుని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు రాజ్యాధికారాన్ని సాధించేందుకు ముందుకు సాగాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఈ సాంవిధాన్ అవగాహన ఎంతో కీలకమని ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి వెనుకబడిన వర్గాల సాధికారతకు ఈ రాజ్యాంగం బలమైన ఆయుధమన్నారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ వరంగల్ చైర్మన్ చందా మల్లయ్య, డీఎస్పీ ప్రతినిధి సుమన్, పలువురు సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

శాలిబండ అగ్నిప్రమాదం షాపు యజమాని మృతి

హైదరాబాద్, నవంబర్ 26: పాతబస్తీ శాలిబండలోని గోమతి ఎలక్ట్రానిక్స్ అగ్నిప్రమాద ఘటనలో షాపు యజమాని శివకుమార్ బన్సాల్ మృతి చెందాడు. ఈ ఘటనలో 80 శాతం కాలిన గాయాలతో డీఆర్‌డీవో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శివకుమార్.. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శివకుమార్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. షాపు యజమాని మృతితో గోమతి ఎలక్ట్రానిక్స్ ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య రెండుకు చేరింది. అలాగే ఈ ఘటనలో గాయపడిన మరో ఆరుగురు బాధితులు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.కాగా.. సోమవారం రాత్రి 10:30 గంటల సమయంలో గోమతి ఎలక్ట్రానిక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షాపులోని ఎలక్ట్రానిక్ వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. అయితే ఓ కారు స్పీడ్‌గా వచ్చి షాపును ఢీకొనడం వల్ల ప్రమాదం జరిగిందని మొదట వాదనలు వినిపించాయి. కారు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజాలు బయటకు వచ్చాయి. ముందుగా గోమతి ఎలక్ట్రానిక్ షాపులోనే అగ్నిప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. షాపులోని రిఫ్రిజిరేటర్లు, ఏసీ కంప్రెషర్లలో భారీ పేలుడు జరిగింది. ఈ పేలుళ్ల ధాటికి షాపు బయట పార్క్ చేసి ఉన్న కారు పల్టీలు కొట్టింది. కారు అద్దాలు పగులగొట్టి డ్రైవర్ బయటకు వచ్చేయగా.. ఆ తరువాత మంటలు వ్యాపించి కారు మొత్తం కాలిబూడిదైంది. ఈ ఘటన జరిగిన సమయంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోగా.. ఈరోజు షాపు ఓనర్ మరణించాడు.

బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్ బుద్ధి మార్చుకోవాలని హితవు

హైదరాబాద్, నవంబర్ 26: రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంపై బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేయడం తగదంటూ రాష్ట్ర మంత్రి సీతక్క మండి పడ్డారు. ఆడబిడ్డలు, మహిళా సంఘాలు ఎంపిక చేసుకున్న డిజైన్లలోనే చీరలను ఇస్తున్నామని.. దీనిపై బీఆర్ఎస్ నాయకులు కలర్ బాగాలేదని, డిజైన్ బాగాలేదని విమర్శలు గుప్పించడం సరికాదన్నారుకేటీఆర్, హరీశ్ రావులే టార్గెట్‌గా.ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే హరీశ్ రావులపై తీవ్రంగా ధ్వజమెత్తారు సీతక్క. సహజంగానే ఆడవాళ్లు ఎదుగుతుంటే.. వాళ్లిద్దరూ ఓర్వలేకపోతున్నారన్నారు. ఆడబిడ్డలు చీరలు తీసుకుని ఎంతగానో సంబరపడుతుంటే అవి వాళ్ల కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మహిళలు సంతోషంగా ఉండటంతో వారు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమె త్తారు. బీఆర్ఎస్ గతంలో ఇచ్చినట్టుగా.. తామేమీ సూరత్ నుంచి కిలోల లెక్కన తీసుకురాలేదని, సిరిసిల్ల నేతన్నలు తమ చేతులతో

స్వయంగా నేసిన చీరలనే పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కావాలంటే కేటీఆర్, హరీశ్ రావు, కవితలు.. సిరిసిల్ల వెళ్లి అక్కడి చేనేత కార్మికులను అడిగి వివరాలు తెలుసుకోవచ్చని స్పష్టం చేశారామె. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎంతో నాణ్యతతో కూడిన చీరలను పంచుతుంటే బీఆర్ఎస్ కార్యకర్తలు కావాలనే అవి బాగాలేవని మాట్లాడటం సిరిసిల్ల నేతన్నలను అవమానించినట్లు అవుతుందన్నారు.చీరల్ని కొందరికే ఇస్తున్నామన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణల్ని ఖండించిన మంత్రి.. మహిళా సంఘాల సభ్యులతో పాటు సభ్యత్వంలేని మహిళలనూ సంఘంలోకి ఆహ్వానిస్తూ చీరలు అందజేస్తున్నామని వివరిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఏం చేసినా.. ప్రతిపక్ష నేతలు ఓర్చుకోవడం లేదని ఆమె మండిపడ్డారు. అలాగే ఫ్రీ బస్సు పెడితే బ్రేక్ డాన్స్ చేసుకోవాలని, మహిళలు కొట్టుకుంటున్నారని దుష్ప్రచారం చేశారని ఆమె గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బుద్ధి మార్చుకుంటే బావుంటుందని సూచించారామె. మహిళలకు మంచి జరుగుతుంటే స్వాగతించడం, సంతోషించడం నేర్చుకోవాలని హితవు పలికారు.

గోపీనాథ్ చనిపోకపోయినా బైపోల్ వచ్చేది

హైదరాబాద్, నవంబర్ 25: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణస్వీకారం స్వీకారం చేశారు. స్పీకర్ కార్యాలయంలో నవీన్ చేత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రమాణం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ దినోత్సవం రోజు ప్రమాణ స్వీకారం చేయడం తన అదృష్టమన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలపెట్టుకుంటానని తెలిపారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం పని చేస్తానని.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు.సోషల్ మీడియాలో తనతో పాటు కుటుంబ సభ్యులను వ్యక్తిగత టార్గెట్ చేశారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ గెలుపు ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకానికి మరింత పెంచిందన్నారు. మాగంటి గోపీనాథ్ చనిపోక పోయినా జూబ్లీహిల్స్‌లో బైపోల్ వచ్చేదన్నారు. కేసు కోర్టులో ఉన్న సమయంలోనే గోపీనాథ్ కాలం చేశారని చెప్పుకొచ్చారు. గోపీనాథ్‌పై వేసిన కేసును వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు. ఉప ఎన్నికల్లో మద్దతు తెలిపిన ఎంఐఎం పార్టీకి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇది ప్రజా ప్రభుత్వం కాదు దగా ప్రభుత్వం

హైదరాబాద్ : ఇది ప్రజా ప్రభుత్వం కాదని..దగా ప్రభుత్వం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. బుధవారం ఆదర్శనగర్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీలకు రాజకీయం, విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రెండు సంవత్సరాలు అవుతున్నా అమలు చేయకుండా బీసీలకు తీరని మోసం, దగా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్లమెంట్ లో బిల్లు ఆమోదించి 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్ధత లభిస్తుందని బిల్లు పెట్టిన సమయంలోనే తాము ప్రభుత్వానికి స్పష్టం చేసిన

విషయాన్ని గుర్తు చేశారు. మొదటి నుండి కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల విషయంలో చిత్తశుద్ధితో లేదని విమర్శించారు. బీసీల పట్ల నిజంగా ప్రేమ ఉంటే బిల్లుకు చట్టబద్ధత కోసం రాష్ట్రపతిని ఎందుకు కలవలేదని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పై ఎందుకు వత్తిడి తీసుకురాలేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ వంటి అగ్రనేతలు ఎవరు కూడా ఎందుకు రాలేదని ప్రశ్నించారు.సమాజంలో 50 శాతంకు పైగా ఉన్న బీసీలకు సర్పంచ్ ఎన్నికలలో 17.08 శాతం కేటాయించి అవమానిస్తారా ? అని ప్రశ్నించారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని రీతిలో రేవంత్ రెడ్డి బిసి లను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సర్పంచ్ ఎన్నికలను నిలిపివేయాలని, ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ లతో ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

మరో కేసులో ఐబొమ్మ రవి అరెస్ట్

కొత్త కొత్త సినిమాలను పైరసీ చేసి. ఐబొమ్మ, బప్పం టీవీ వంటి వెబ్‌సైట్‌లలో అప్‌లోడ్ చేస్తున్న ఇమ్మడి రవి అలియాస్ ఐబొమ్మ రవిని.. ఇటీవల హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. విదేశాల్లో ఉండే ఇమ్మడి రవి.. ఇటీవల హైదరాబాద్‌కు రాగా.. పక్కా ప్లాన్ ప్రకారం వల వేసి పట్టుకుని అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే పలు సెక్షన్ల కింద అరెస్ట్ చేసి.. చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇమ్మడి రవిపై.. సైబర్ క్రైమ్ పోలీసులు మరో కేసు పెట్టి అరెస్ట్ చేశారు.కోర్టు ఆదేశాలతో చంచల్‌గూడ జైలులో ఉన్న ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన పోలీసులు. కోర్టు ముందు ప్రవేశపెట్టారు. పీటీ వారెంట్ జారీ చేసిన పోలీసులు.. ఇమ్మడి రవిని అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు.. ఇప్పటివరకు ఇమ్మడి రవిపై 5 కేసులు నమోదు చేశారు. ఇమ్మడి రవి తరఫు లాయర్లు మాత్రం ఆయనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ బెయిల్ పిటిషన్ కూడా విచారణకు రానుంది.మరోవైపు.. ఈ సినిమా పైరసీ కేసులో ఇప్పటికే పోలీసులు విచారణ జరపగా.. ఆ విచారణలో ఇమ్మడి రవి నుంచి సరైన సమాధానాలు రాలేదని పోలీసులు వెల్లడించారు. అందుకే మరింత లోతైన విచారణ కోసం.. మరోసారి కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. మరో 7 రోజుల పాటు తమ కస్టడీకి ఇమ్మడి రవిని ఇవ్వాలని కోర్టును అభ్యర్థించారు. అయితే పోలీసుల కస్టడీ పిటిషన్‌పై కోర్టు.. (గురువారం) విచారణ జరపనుంది.

గురువారం, నవంబర్ 27, 2025

TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితి https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

భూమన వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశాయ్

తిరుమల, నవంబర్ 26: టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి (ఫైర్ అయ్యారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి కేసు విచారణకు హాజరైన తరువాత కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బ తిన్నాయన్నారు. కేసు అంశంపై మాట్లాడకుండా కరుణాకర్ రెడ్డి పిట్ట కథలు చెప్పారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగను దాతగా.. దొంగతనాన్ని బహుమతిగా మారుస్తూ పాలకమండలి తీర్మానంపై ఎందుకు సంతకం పెట్టారని ప్రశ్నించారుతీర్మానం ఆమోదించి.. తనకు సంబంధం లేదంటే ఎలా అని నిలదీశారు. నిప్పు.. ఉప్పు అంటున్న భూమన ఎందుకు సంతకం చేశారో భక్తుల కు చెప్పాలని డిమాండ్ చేశారు. దొంగతనం చేసిన సీసీ టీవీ ఫుటేజ్‌ను ఎందుకు తొలగించారని అడిగారు. వీఐ శివశంకర్ రెడ్డిపై అనేక ఆరోపణలు వస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదంటూ ప్రశ్నలు సంధించారు. పరకామణిలో చోరీ అయిన ప్రతి పైసాని రాబడుతామన్నారు. పరకామణి కేసులోని నిందితులను శిక్షించే వరకు పోరాడుతామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.

అందరూ ఒకేసారి ఒకే రకం పంట వేయవద్దు

అనంతపురం: రైతులంతా ఒకేసారి ఒకే రకం పంట సాగుచేస్తే గిట్టుబాటు ధరలేక నష్టాలు వస్తున్నాయని, ఈ పద్ధతిని విడనాడాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత(సూచించారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతన్నా-మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మామిళ్లపల్లిలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. రైతన్నల ఇళ్ల వద్దకే వెళ్లి 'అన్నదాత సుఖీభవ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా' అని ఆరాతీశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన కరపత్రాన్ని అందజేశారు. అనంతరం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో కలిసి రైతులతో సమావేశమై పంటల సాగుపై చర్చించారు. రైతులంతా ఒకేరకం పంట, ఒకే సీజన్‌లో సాగుచేయడం ద్వారా దిగుబడులు అధికమై ధరలు తగ్గి నష్టపోతారన్నారు. వేర్వేరు పంటలు పెట్టుకోవాలన్నారు. ఎప్పుడు, ఏ పంటలు సాగుచేయాలి, తెగుళ్ల నివారణకు ఎటువంటి మందులు పిచికారీ చేయాలన్న అంశాలపై రైతులకు అధికారులు సూచనలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ కిష్టయ్య, ఏఓ మాధురి, డీసీఎంఎస్, మార్కెట్‌యార్డ్ చైర్మన్లు నెట్టెం వెంకటేష్, బోయపాటి సుధాకర్ చౌదరి, కన్వీనర్ పోతుల య్య, మాజీ నాయకులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరిస్తాం పవన్ కల్యాణ్ భరోసా

అంబేద్కర్ కోనసీమ జిల్లా, నవంబరు 26 : గత జగన్ ప్రభుత్వంలో రైతులు ఇబ్బంది పడ్డారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను తమ ప్రభుత్వంలో సరిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. (బుధవారం) అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా రైతన్నలతో సమావేశం అయ్యారు. వారి సమస్యలను విని వాటిని పరిష్కరిస్తాని భరోసా కల్పించారు. అనంతరం పవన్ కల్యాణ్ రైతులనుద్దేశించి మాట్లాడారు.అన్నదాతల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికే తాను ఇక్కడకు వచ్చానని.. ఓట్ల కోసం కాదని స్పష్టం చేశారు. శంకరగుప్తం డ్రైన్‌తో తాగునీటి జలాలు ఉప్పుమయంగా మారాయని వివరించారు. జిల్లాలో డ్రైన్ ఆధునీకరణకు రూ. 4వేల కోట్లు అవసరమని తెలిపారు. రైతులు తనను సినిమా తీసి డబ్బులు ఇవ్వమంటున్నారని చెప్పుకొచ్చారు. పైసలు ఎవరి జేబు నుంచి ఇచ్చేవి కావని స్పష్టం చేశారు.వరాలు ఇవ్వడానికి తాను సీఎంను కాదని.. తానూ కూడా సీఎంను అడగాలని తెలిపారు. ప్రభుత్వం ఉచిత పథకాలతో పాటు.. అభివృద్ధి చేయాలని సూచించారు. డిసెంబరు రెండో వారంలో రైతులతో మరోసారి సమావేశం నిర్వహిస్తానని పేర్కొన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో డ్రైన్లు ఆధునీకరణకు రూ. 4 వేల కోట్లు అవసరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

పిల్లలకు అర్థమయ్యేలా పుస్తక రూపంలో బాలల భారత రాజ్యాంగం

అమరావతి, నవంబర్ 26: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, పలువురు మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాక్ అసెంబ్లీ డ్రిల్ అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విద్యార్థులతో మాక్ అసెంబ్లీ ని మెయిన్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేయాలని అకున్నామని తెలిపారు. అయితే రూల్స్ పర్మిట్ చేయవని స్పీకర్ చెప్పడంతో పాటు అసెంబ్లీ ప్రాంగణంలోనే ఈ కార్యక్రమం నిర్వహిద్దామని అన్నట్లు చెప్పారు. ఈ మాక్ అసెంబ్లీ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. భారత రాజ్యాంగాన్ని అడాప్ట్ చేసుకున్న రోజు ఈ రోజు అని.. అందుకే పిల్లలకు అర్థం అయ్యే రీతిలో బాలల భారత రాజ్యాంగాన్ని పుస్తక రూపంలో తెచ్చామని అన్నారు. రాజ్యాంగం భారత దేశపు ఆత్మ అని.. అందుకే మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అబుల్ కలామ్ అజాద్ వంటి వారి గురించి ఈ పుస్తకంలో ఉంచామని వెల్లడించారు.పిల్లల సక్సెస్‌లో తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుందన్నారు. నైతిక విలువలపై చాగంటి కోటేశ్వరరావు చెప్పినది ఎంతో మంచి మాటన్నారు. చేసిన పనిని ధైర్యంగా తల్లికి చెప్పగలిగితే అందరూ మంచి పౌరులుగా మారుతారని చాగంటి అన్నారని.. ఇదే విషయం ముఖ్యమంత్రికి కూడా తాను చెప్పినట్లు తెలిపారు. చాగంటి కోటేశ్వరరావుకు క్యాబినెట్ ర్యాంకు ఇచ్చి సలహదారుగా నియమిస్తే.. ఒక్క రూపాయి కూడా వద్దని ప్రభుత్వ బాధ్యతను తన డబ్బులతోనే నిర్వహిస్తామని ఆయన చెప్పారని తెలిపారు. పిల్లల కోసమే ప్రతి ఒక్కరం కష్టపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తున్నామని చాలా వరకూ సాధించామన్నారు. పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అనుసంధానం కావాలని పిలుపునిచ్చారు. 'క్రమశిక్షణ పట్టుదల నాలో ఉందంటే నా తల్లి భువనేశ్వరినే కారణం.. మిమ్మల్ని మీ తల్లి దండించిందో లేదో తెలియదు. నేను తప్పు చేస్తే నా తల్లి దండించింది... చిన్న తప్పు మాట్లాడితే వెంటనే మెసేజ్ చేస్తుంది' అని తెలిపారు. గాజులు తొడుక్కున్నావా, అమ్మాయిలా ఏడుస్తావా అంటూ మహిళలను కించపరిచే మాటలు ఎవ్వరూ వాడొద్దన్నారు. పుస్తకాల్లో ఉంటే చాలదని.. అమలులో ఉండాలని మంత్రి అన్నారు.45 వేల ప్రభుత్వ పాఠశాలల్లో ఈ లైవ్‌ను విద్యార్థులు చూస్తున్నారని తెలిపారు. చర్చ వాస్తవాలతో జరగాలని... గొడవలతో కాదన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభించినప్పుడు రాజ్యంగం కాపీని చేతపట్టి పాదయాత్ర చేసినట్లు తెలిపారు. తన హక్కుల గురించి పోలీసులను అడిగితే తెలియదంటూ సమాధానం చెప్పారని.. ఎస్పీని అడగమన్నారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచి రాజ్యంగం గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా చేయాలని ఆనాడే నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా రాష్ట్రాన్ని, దేశాన్ని గర్వపడేలా చేయాలని విద్యార్థులకు మంత్రి లోకేష్ సూచించారు.

సుప్రీంకోర్టులో లిక్కర్ కేసు నిందితులకు ఊరట

ఢిల్లీ, నవంబరు 26: ఆంధ్రప్రదేశ్ లిక్కర్ కేసు నిందితులకు సుప్రీంకోర్టు లో ఊరట లభించింది. ఈ కేసులో సుప్రీంకోర్టును నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప ఆశ్రయించారు. న్యాయస్థానంలో నిందితులు వేసిన పిటిషన్‌పై (బుధవారం) విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి.ఈ క్రమంలో సరెండర్ నుంచి నిందితులకు మినహాయింపు ఇచ్చింది న్యాయస్థానం. 10 రోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలని సిట్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రిజైండర్ దాఖలు చేసేందుకు ఐదు రోజుల సమయం కోరారు నిందితుల తరపు న్యాయవాదులు. డిసెంబరు 15వ తేదీకి కేసు విచారణ వాయిదా వేసింది. ఇటీవల లిక్కర్ కేసులో ఏపీ హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును లిక్కర్ కేసు నిందితులు ఆశ్రయించిన విషయం తెలిసిందే.

రైతుల అకౌంట్‌లలోకి మరో రూ.6వేలు

అమరావతి, నవంబర్ 26:ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతులకు తీపిక బురు చెప్పారు. అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు ఇటీ వల విడుదల చేయగా.. తాజాగా మూడో విడత నిధుల విడుద లపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నదాత సుఖీభవ పథకం మూడో విడత లబ్ధిని ఫిబ్రవరిలో అందిస్తామని తెలిపారు. ఈ నెల 21న రెండో విడత కింద రూ.7వేలు చొప్పున విడుదల చేసిన సంగతి తెలిసిందే. మూడో విడతలో రూ.6వేలు రైతుల బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేయనున్నారు. ఏపీ ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలు జమ చేస్తోంది.. అందులో రూ.6వేలు కేంద్రం ఇస్తుండగా.. ఏపీ ప్రభుత్వం మరో 14 వేలు కలిపి మొత్తం రూ.20 వేలు ఇస్తోంది. మరోవైపు పత్తి కొనుగోళ్లకు సంబంధించి సీసీఐ కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందుల్ని రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు. మంత్రి పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్నిసందర్శించి రైతులతో మాట్లాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే పత్తి రైతుల సమస్యలపై కేంద్రానికి లేఖ రాశారని గుర్తు చేశారు మంత్రి అచ్చెన్నాయుడు. పత్తి తేమ శాతం 18 ఉన్నా కొనుగోలు చేయాలని కేంద్రాన్ని కోరారని మంత్రి వివరించారు. డిసెంబర్ 1 నుంచి పూర్తిస్థాయిలో పత్తి కొనుగోళ్లు జరిగేలా చూస్తామని.. కొనుగోలు కేంద్రాలను పెంచాలని కేంద్రాన్ని కోరగా సానుకూల స్పందన వచ్చిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని.. పత్తికి సరైన ధర రావాలంటే, నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా తేమ శాతం ఉండాల్సిన ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన పత్తిని శుభ్రం చేసి, దూదిని వేరుచేసే జిన్నింగ్ యంత్రాల పనితీరును, ప్రక్రియను వివరంగా తెలుసుకున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియలో ఎక్కడా రైతులకు నష్టం కలగకుండా పారదర్శకత పాటించాలని సూచించారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర తప్పనిసరిగా అందేలా ప్రభుత్వం తరపున పూర్తి భరోసా కల్పిస్తున్నామన్నారు. పత్తి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వెంటనే అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవచ్చన్నారు. తుఫాను హెచ్చరి కలతో. రైతులు ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారుతుం దని.. రానున్న 48 గంటల్లో తుఫాను తీవ్రత పెరిగే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని.. ముఖ్యంగా వరి కోతలు కోసిన రైతులు వెంటనే తమ పంటను/ ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించా లన్నారు. రైతులు ధాన్యం కాపాడుకునేందుకు వీలుగా, ప్రభుత్వం తరపున ఉచితంగా పట్టలు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా యంత్రాంగం ద్వారా వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు జాగ్రత్తలు చెబుతారని. దయచేసి వారి సూచనలను తప్పక పాటించా లన్నారు. సముద్రం అలజడిగా మారుతున్నందున, మత్స్యకార ులు వేటకు వెళ్లొద్దని సూచించారు. వేటకు వెళ్లిన వారు తక్షణమే వెనక్కు రావాలలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు, రైతాంగానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు మంత్రి అచ్చెన్నాయుడు.

టీటీడీకి రూ.9 కోట్లు విరాళం దాతను అభినందించిన చైర్మన్

తిరుమల : అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు) మంతెన రామలింగరాజు , కుమార్తె మంతెన నేత్ర, అల్లుడు వంశీ గాదిరాజుల పేరు మీదుగా రూ.9 కోట్లు విరాళంగా అందించారు. తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయాల ఆధునీకరణకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో మీడియా సమావేశం నిర్వహించి దాతను అభినందించారు. మంతెన రామలింగరాజు 2012 లో కూడా టీటీడీకి రూ.16.06 కోట్లు విరాళంగా ఇచ్చారని చెప్పారు. తిరుమలలో భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనలో తన వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన రామలింగరాజుకు అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో టీటీడీకి మరిన్ని విరాళాలు అందిస్తారని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విజయ నగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

సజ్జల జైలుకెళ్లడం ఖాయం బుద్దా వెంకన్న మాస్ వార్నింగ్

విజయవాడ, నవంబరు 26 : వైసీపీ కీలక నేత సజ్జల రామ కృష్ణారెడ్డి పై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సజ్జల మళ్లీ నోటి దూల మొద లెట్టారని.. వైసీపీలో ఆయన శకుని, శూర్పణక లాంటి వారని సెటైర్లు గుప్పించారు. సజ్జల గురించి విజయసాయి రెడ్డి ఎప్పుడో చెప్పారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు చంద్రబాబుపై కేసులు ఉన్నట్లు సజ్జల చెప్పడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు బుద్దా వెంకన్న.వైఎస్సార్ సీఎంగా ఉండగా అనేక విచారణలు చేసినా చంద్రబాబుపై ఎలాంటి తప్పులను చూపలేకపోయారని గుర్తుచేశారు. పిల్ల కాకి అయిన జగన్ మోహన్‌రెడ్డికు ఉండేల్ దెబ్బ ఏం తెలుసు అని ఎద్దేవా చేశారు. చంద్రబాబుపై అన్యాయంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కేసులు పెట్టారని మండిపడ్డారు. ఆ సమయంలో ప్రజలే చంద్రబాబుకు అండగా నిలిచారని చెప్పుకొచ్చారు. 151 నుంచి 11సీట్లతో ప్రజలు వైసీపీని ఓడించి బుద్ధి చెప్పారని విమర్శలు చేశారు. (బుధవారం) విజయవాడలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు బుద్దా వెంకన్న.'రైతుల మీద మొసలికన్నీరు కారుస్తున్న సజ్జల గత ఐదేళ్లల్లో ఏం చేశారు. గంజాయిని సాగు చేయించి కోట్లు దండుకున్నారు. జగన్ అండ్ కో పాల్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి రావడం కలనే. వైసీపీ నాశనం అవడానికి సజ్జల మూల కారణమని మీ నాయకులే చెబుతున్నారు. మద్యం ద్వారా పేదల ప్రాణాలు బలి చేశారు. కోట్ల రూపాయలు దోచుకున్నారు కాబట్టే కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. త్వరలోనే నీ పాత్ర బయటకు వస్తుంది.. నువ్వు జైలుకు వెళ్తావు. ర్యాలీలు, విదేశాలకు వెళ్లే జగన్.. కోర్టుకు వెళ్లమంటే అనారోగ్యం అంటారు. మొన్న కోర్టు మొట్టికాయలు వేస్తే హాజరయ్యారు. విజయసాయి రెడ్డి మీపై చేసిన విమర్శలకు సమాధానం చెప్పే దమ్ము ఉందా. నువ్వు అధికారంలోకి వస్తే చంద్రబాబు సంగతి చూస్తావా. ఏంటి నువ్వు చూసేది... నువ్వు చేసిన ఘోరాలు బయటకు వస్తున్నాయి' అని బుద్దా వెంకన్న హెచ్చరించారు.

కానిస్టేబుల్‌గా ఎంపికైన వారికి తీపికబురు

అమరావతి:రాష్ట్రంలో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపికకు 2024లో మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. దాదాపు మూడున్నర నెలల కిందట ఫలితాలు విడుదల అయ్యాయి. అయినా ఇప్పటివరకు ఎంపికైన అభ్యర్థులకు ట్రైనింగ్ ప్రారంభించలేదు. అయితే తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్‌గా ఎంపికైన వారికి తీపిక బురు అందించింది. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ట్రైనింగ్ ప్రారంభించటానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపింది. డిసెంబరు రెండో వారం నుంచి శిక్షణ ప్రారంభి స్తామని.. ఈ మేరకు సమాచారాన్ని అభ్యర్థులకు తెలియజే స్తామని ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ డీఐజీ సత్య ఏసుబాబు వెల్లడించారు. దీంతో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో మొత్తం 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి 2022 నవంబరులో.. అప్పటి వైసీపీ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. అనంతరం ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. ఆ తర్వాత న్యాయపరమైన చిక్కుల కారణంగా మెయిన్స్ పరీక్ష జరగలేదు. దీంతో కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియ నిలిచిపోయింది. అయితే 2024లో ప్రభుత్వం మారాక.. నోటిఫికేషన్‌పై న్యాయపరమైన చిక్కులన్నింటినీ అధిగమించింది. అనంతరం మెయిన్స్ పరీక్షలు నిర్వహించి.. మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసింది. తర్వాత కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితా ఇచ్చింది.ఈ జాబితా విడుదలై మూడున్నర నెలలు దాటుపోతోంది. అయినా ఎంపికైన వారికి ట్రైనింగ్ ప్రారంభం కాలేదు. అయితే అభ్యర్థులందరికీ సెప్టెంబరులో ట్రైనింగ్ ప్రారంభిస్తామని.. 9 నెలల్లో పూర్తి చేసి పోస్టింగులు ఇస్తామని ఆగస్టు ఒకటో తేదీన ఫలితాల విడుదల సందర్భంగా హోంమంత్రి అనిత ప్రకటన చేశారు. కానీ నవంబరు ముగుస్తున్నా ఆ ప్రకటన అమలుకు నోచుకోలేదు. ఎప్పుడు ట్రైనింగ్ స్టార్ట్ చేస్తారో, ఎప్పుడు ఉద్యోగాల్లో జాయిన్ అవుతామో తెలియక.. చాలా మంది అభ్యర్థులు చిన్నా చికతా పనులు చూసుకున్నారని తెలుస్తోంది.

నాన్న ఇచ్చిన హామీని ఇప్పుడు నెరవేర్చాను

చెన్నై: కోయంబత్తూరులో సెమ్మొళి పూంగాను నిర్మిస్తానంటూ తన తండ్రి, డీఎంకే అధ్యక్షుడు కరుణానిధి 15 ఏళ్ల క్రితం ఇచ్చిన హామీని ఎట్టకేలకు తాను నెరవేర్చానని ముఖ్యమంత్రి స్టాలిన్(పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆయన ఓ సందేశం విడుదల చేశారు. 2010లో కోవైలో జరిగిన ప్రపంచ తమిళ ప్రాచీన భాషా మహానాడులో సెమ్మొళి పూంగాను ఏర్పాటు చేయనున్నట్లు అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి ప్రకటించారని గుర్తు చేశారు.ఆ మేరకు 2021లో డీఎంకే ప్రభుత్వం అధికారంలో రాగానే సెమ్మొళి పూంగా పనులు ప్రారంభించనున్నట్లు ప్రకటించి, 2023లో శంకుస్థాపన చేశానని, మంగళవారం మధ్యాహ్నం ఆ ఉద్యానవనాన్ని ప్రారంభించడం తనకెంతో సంతోషా న్ని కలిగిస్తోందన్నారు. కోయంత్తూరులో గాంధీపురం సెంట్రల్ జైలు ప్రాంగణంలో 165 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయిలో నిర్మించనున్న ఉద్యానవన ప్రాజెక్టులో తొలివిడతగా 45 ఎకరాల్లో రూ. 208.50 కోట్లతో అన్ని హంగులతో నిర్మించిన 'సెమ్మొళి పూంగాను' ఆయన మంగళవారం ప్రారంభించారు. ఆ తర్వాత బ్యాటరీ కారులో తన మంత్రివర్గ సహచరులు, అధికారులతో కలిసి పూంగా అంతటా పర్యటించారు.ఆ తర్వాత శెట్టిపాళయం నగర పంచాయతీ ఓరాట్టుకుప్పయ్ గ్రామంలో జీడి నాయుడు ట్రస్టు అందించిన రూ.5.67 కోట్ల వ్యయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన 86 ఇళ్ళను కూడా ప్రారంభించి, లబ్దిదారులకు ఇంటి

పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేఎన్ నెహ్రూ, ఎంపీ సామినా?థన్, టీఆర్బీ రాజా, ఎన్.కయల్‌విళి సెల్వరాజ్, ఎంపీలు గణపతి రాజ్‌కుమార్, ఈశ్వరసామి, శాసనసభ్యులు వి.సెంథిల్‌బాలాజీ, నగరపాలక నిర్వహణ నీటి సరఫరా శాఖ ముఖ్య కార్యదర్శి డి.కార్తికేయన్, నగరపాలక నిర్వహణా సంచాలకులు పి.మ?థుసూదన్ రెడ్డి, కోయంబత్తూరు జిల్లా కలెక్టర్ పవన్‌కుమార్ కె.గిరియప్పన్వర్, కోయంబత్తూరు కార్పొరేషన్ మేయర్ కె.రంగనాయకి రామచంద్రన్, కమిషనర్ ఎం.శివగురు ప్రభాకరన్, డిప్యూటీ మేయర్ ఆర్ వెట్రిసెల్వన్ తదితరులు పాల్గొన్నారు.పార్కులో ప్రత్యేకతలు..సీఎం స్టాలిన్ ప్రారంభించిన సెమ్మొళి పూంగాను 23 రకాల ఉద్యానవనాల సముదాయంగా నిర్మించారు. హెర్బల్ గార్డెన్, పొప్పొడి తోట, వాటర్ గార్డెన్, లిల్లీ గార్డెన్, ఫ్లవర్ గార్డెన్, వెదురుతోట, గులాబీల తోట, పచ్చదనం పరచుకున్న చిట్టడవులు, సంగ సాహిత్యంలో ప్రస్తావించిన వృక్షాలు, పూల మొక్కలున్నాయి. రెండు వేల రకాలకు పైగా గులాబీ మొక్కలు కూడా ఈ ఉద్యానవనంలో పెంచారు. 500 మంది కూర్చునేలా ఓపెన్ ఎయిర్ హాల్, పార్కు సిబ్బందికి గదులు, రెస్టారెంట్, రిటైల్ అవుట్ లెట్, కృత్రిమ జలపాతం కూడా ఉన్నాయి. ఈ ఉద్యా నవనం గ్రౌండ్‌ఫ్లోర్‌లో 453 కార్లు నిలిచేందుకు పార్కింగ్ ఏరి యా, 10 బస్సులు, 1000 ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేయ డానికి అనువైన స్థలం ఉన్నాయి. అంతే కాకుండా ఈ పార్కులో జర్మన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రెండు కిలోమీటర్ల పొడవైన వర్షపునీటి సంరక్షణ డ్రైనేజీ వ్యవస్థ కూడా ఉంది.

అయ్యబాబోయ్ పీఎంవో అధికారి అమిత్ షా దత్తపుత్రుడు

న్యూ ఢిల్లీ :తాను ప్రధానమంత్రి కార్యాలయంలో పనిచేసే ఉన్నతాధికారినని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దత్తపుత్రుడిని అని చెప్పుకుంటూ ఒక వైద్యుడిని ఏకంగా రూ.2.7 కోట్లకు మోసం చేసిన హై-ప్రొఫైల్ కేటుగాడిని విజయనగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని విజయనగర్ నివాసి అయిన సుజయ్ అలియాస్ సుజయేంద్రగా గుర్తించారు. పోలీసుల నివేదికల ప్రకారం.. నిందితుడు సుజయ్ జమ్మూ కశ్మీర్‌కు చెందిన ఒక వైద్యుడిని సంప్రదించి, ఉన్నత వర్గాల్లో తనకు ఉన్న పలుకుబడిని ప్రదర్శించాడు. వైద్యుడి నమ్మకాన్ని సంపాదించడం కోసం అతను ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌తో వేదిక పంచుకున్న ఫొటోలను చూపించాడు.దేవనహళ్లి సమీపంలో అత్యాధునిక విల్లా తరహా ఆయుర్వేద ఆసుపత్రి ప్రారంభించడానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులను తాను సులభంగా మంజూరు చేయిస్తానని సుజయేంద్ర హామీ ఇచ్చాడు. ఈ హామీని నమ్మిన వైద్యుడి నుండి ఆసుపత్రి అనుమతులు, ఇతర సాకుల పేరుతో విడతల వారీగా సుజయేంద్ర మొత్తం రూ.2.7 కోట్లు వసూలు చేశాడు. మోసపోయిన వైద్యుడు ఫిర్యాదు చేయడంతో, విజయనగర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించి సుజయేంద్రను అరెస్టు చేశారు. విచారణలో అతని పాత నేర చరిత్ర బయటపడింది.మోసాలకు పాల్పడేందుకు సుజయేంద్ర ఒక ఐఏఎస్ అధికారి బంధువుతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నాడు. అంతేకాక పలు మతాల సాధువులు, కర్ణాటక ప్రభుత్వంలోని సీనియర్ నాయకులతో వేదికను పంచుకున్న ఫోటోలను చూపించి తాను పెద్ద వీఐపీని అని చెప్పుకునేవాడు. గతంలోనూ అతడు పలు నేరాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటికే రెండుసార్లు జైలు శిక్ష అను భవించినట్లు విచారణలో తేలింది. అతనిపై ఇప్పటికే 4 చెక్ బౌన్స్ కేసులు ఉన్నాయి. ఇన్ని మోసం కేసులు ఉన్నప్పటికీ అతను ఉప ముఖ్య మంత్రితో ఒక వేదికను పంచుకోవడం ఎలా సాధ్యమైందనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అతను ఇంకా ఎవరినీ మోసం చేశాడు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాజ్యాంగంపై దాడి జరగనివ్వను దానిని రక్షించడమే నా కర్తవ్యం

న్యూ ఢిల్లీ :రాజ్యాంగం పేదలకు రక్షణ కవచమని, దానిని రక్షించడమే తన కర్తవ్యమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. రాజ్యాంగంపై ఎటువంటి దాడిని అనుమతి ంచబోమని ప్రజలు ప్రతిజ్ఞ చేయాలని కోరారు. రాజ్యాంగంపై ఏదైనా దాడి జరిగితే ముందు నిలబడే వ్యక్తిని తానేనని అన్నారు. రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంత వరకు ప్రతి భారతీయుడి హక్కులు సురక్షితంగా ఉంటాయని అభిప్రాయ పడ్డారు. నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ మేరకు ఎక్స్‌లో రాహుల్ పోస్ట్ చేశారు."భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు. అది దేశంలోని ప్రతి పౌరుడు చేసిన పవిత్ర వాగ్దానం. ఏ మతమైనా, ఏ కులమైనా, ఏ ప్రాంతం వారైనా, ఏ భాష మాట్లాడినా, పేదలైనా, ధనికులైనా రాజ్యాంగం ద్వారా సమానత్వం, గౌరవం, న్యాయం పొందుతారు. రాజ్యాంగం పేదలు, అణగారిన వర్గాలకు చెందిన ప్రతి పౌరుడి గొంతుకకు రక్షణ కవచం. రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంత కాలం ప్రతి భారతీయుడి హక్కులు సురక్షితంగా ఉంటాయి. రాజ్యాంగంపై ఎటువంటి దాడిని అనుమతించబోమని ప్రతిజ్ఞ చేద్దాం. రాజ్యాంగాన్ని రక్షించడం నా బాధ్యత" అని రాహుల్ గాంధీ తెలిపారు.దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఖర్గేన్యా యం, సమానత్వం, స్వేచ్ఛ, పరస్పర సోదరభావం, లౌకికవాదం, సోషలిజం వంటి రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలను రక్షించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రేమ, సోదరభావం, సామరస్యం కోసం ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్వేచ్ఛను కాపాడు తానని అన్నారు. అలాగే దేశ ప్రజలకు

రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్‌లో సుదీర్ఘమైన పోస్ట్ చేశారు."రాజ్యాంగ పరిషత్?లోని గొప్ప నాయకులందరి అమూల్యమైన సహకారాన్ని మేము గుర్తుచేసుకుంటున్నాం. మహాత్మా గాంధీ, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాశ్ చంద్రబోస్, మౌలానా ఆజాద్, బాబూ రాజేంద్ర ప్రసాద్, సరోజిని నాయుడు, బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి జాతీయ నాయకులు నవ భారత్?ను నిర్మించడంలో కీలక పాత్ర పోషించారు. నేడు మనకు అత్యంత అవసరమైనది రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలైన న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, పరస్పర సోదరభావం, లౌకికవాదం, సోషలిజంను రక్షించడం" అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్?పై కాంగ్రెస్ ఫైర్‌మరోవైపు, రాజ్యాంగ రాజ్యా ంగ దినోత్సవం నాడు ఆర్ఎస్ఎస్, బీజేపీపై కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ మండిపడ్డారు. రాజ్యాంగంపై దాడి చేసి దాన్ని అణగదొక్కడమే ఆర్ఎస్ఎస్ పాత్రని ఆరోపించారు. రాజ్యాంగం రూపకల్పనలో ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి పాత్ర లేదని అన్నారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగ సూత్రాలను తారుమారు చేస్తున్నారని విమర్శించారు.దేశానికి రాజ్యాంగం వెన్నుముక : బంగాల్ సీఎం మమతా బెనర్జీప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నప్పుడు రాజ్యాంగం అందించే మార్గదర్శకత్వాన్ని కాపాడుకోవాలని టీఎంసీ అధినేత్రి, బంగాల్ సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. భారతదేశ సంస్కృతులు, భాషలు, సమా జాల వైవిధ్యాన్ని అద్భుతంగా కలిపి ఉంచే రాజ్యాంగం దేశానికి వెన్నెముకగా అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్ పోస్టులో రాజ్యాంగం గురించి మమత రాసుకొచ్చారు."దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదకర స్థితిలో ఉంది. సమాఖ్యవాదం అణచివేతకు గురవుతోంది. అందుకే ప్రజలు రాజ్యాంగం అందించే విలువైన మార్గదర్శకత్వాన్ని కాపాడుకోవాలి. రాజ్యాంగ దినోత్సవం నాడు దేశ రాజ్యాంగ రూపకల్పనలో భాగమైనవారికి, ముఖ్యమైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్నాను. రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన బంగాల్ చెందిన సభ్యులకు నివాళులు. మన రాజ్యాంగం దేశానికి వెన్నెముక అని నేను నమ్ముతున్నాను. రాజ్యాంగం మన సంస్కృతులు, భాషలు, సమాజ వైవిధ్యాన్ని అద్భుతంగా కలుపుతుంది" అని మమత తెలిపారు.

క్లైమాక్స్‌కు సీఎం ఫైట్ దానికి ముందే తేల్చేయనున్న హైకమాండ్

కర్ణాటక:కన్నడ నాట అధికార పార్టీలో రాజకీయం రసత్తరంగా సాగుతోంది. సీఎం పదవి కోసం నువ్వా నేనా అన్న చందంగా సిద్ధరామయ్య డీకే శివకుమార్ మధ్య ఫైట్ నడుస్తోంది. తాను ఎలాంటి పదవి కోసం ఆరాటపడడంలేదని డీకే పైకి చెబుతున్న.. లోపల కథ వేరేలా నడిపిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం సిద్ధరామయ్య డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల మధ్య నెలకొన్న వివాదంపై కాంగ్రెస్ హైకమాండ్ త్వరలో కీలక నిర్ణయం తీసుకోనుంది. డిసెంబర్ 1న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకు ముందే ఈ అంతర్గత సమస్యకు తెరదించాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది.పార్టీ సీనియర్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఇవాళ లేదా రేపు చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ చర్చల తర్వాత ప్రస్తుత వివాదానికి పరిష్కారం దొరికే అవకాశం ఉంది. నవంబర్ 28 లేదా 29న సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ లను ఢిల్లీకి పిలిపించి.. సమస్యకు ముగింపు పలికే అవకాశం ఉంది. మరోవైపు కర్ణాటకలో సీఎం పదవికి సంబంధించి ఇరువైపులా ఉన్న నాయకులు ఇటీవల చేస్తున్న బహిరంగ ప్రకటనలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల్లోకి చెడు సంకేతాలు వెళ్లకుండా చూడాలని హైకమాండ్ భావిస్తోంది.ఇరువర్గాల డిమాండ్‌లుకనీసం మార్చి వరకు యథాతథ స్థితి కొనసాగించాలని, అలాగే త్వరలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సిద్ధరామయ్య మద్దతుదారులు కోరుతున్నారు. 2023లో ప్రభుత్వ ఏర్పాటు సమయంలో అనధికారికంగా అంగీకరించినట్లుగా, సీఎం పదవిని డీకేకు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఖర్గే, రాహుల్, సోనియా గాంధీ ఈ అంశంపై తుదినిర్ణయం తీసుకోనున్నారు. ఈ క్రమంలో ఎవరికి వారే తమకే మద్దతు ఇస్తారని గంపెడు ఆశలు పెట్టుకున్నారు.

41 మంది మావోయిస్టుల లొంగుబాటు

బిజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల లొంగుబాట్లు కొనసా గుతున్నాయి. బిజాపూర్ జిల్లా పోలీసుల సమక్షంలో 41 మంది మావోయిస్టులు బుధవారంనాడు లొంగిపోయారు. వీరిలో 12 మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో 32 మంది మావోయిస్టులపై రూ.1.19 కోట్ల రివార్డు సైతం ఉంది.ప్రభుత్వ పునరావాస విధానం నచ్చడం వల్లే మావోయిస్టులు లొంగిపోయినట్టు బిజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులలో పీఎల్‌జీఏ బెటాలియన్ నెంబర్-1కు చెందిన నలుగురు, ఏరియా కమిటీకి చెందిన ముగ్గురు, 11 మంది ప్లాటూన్ అండ్ ఏరియా కమిటీ సభ్యులు, ఇద్దరు పీఎల్‌జీఏ సభ్యులు, నలుగురు ప్లాటూన్ కమాండర్లు, ఒక డిప్యూటీ కమాండర్, ఆరుగురు ప్లాటూన్ మెంబర్లు, తక్కిన వారు నిషేధిత సీపీఐ (మావోయిస్టు)కు చెందిన వారున్నారు. 41 మందిలో 39 మంది మావోయిస్ట్ సౌత్ సబ్-జోనల్ బ్యూరోకి చెందిన వారు. వీరికి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ,

తెలంగాణ స్టేట్ కమిటీ, నిషేధిత ధ్రమతి-గరియాబంద్-నువాపడ డివిజన్లతో సంబంధాలున్నట్టు అధికారులు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వ పునరావాస పథకం కింద తక్షణ సాయంగా రూ.50,000 అందించారు.హింసను వీడిన 790 మంది మావోయిస్టులుకాగా, రాష్ట్ర ప్రభుత్వ పునరావాస పథకం ప్రోత్సాహకరంగా ఉండటంతో మావోయిస్టులు హింసను వీడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని, తక్కిన మావోయిస్టులు కూడా హింసామార్గాన్ని విడనాడాలని ఎస్పీ జితేంద్ర యాదవ్ విజ్ఞప్తి చేశారు. తాజా లొంగుబాట్లతో జిల్లాలో 2024 జనవరి నుంచి 790 మంది మావోయిస్టులు లొంగిపోయినట్టు చెప్పారు. ఇదే సమయంలో జిల్లాలో 202 మంది నక్సలైట్లు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారని, 1,031 మందిని అరెస్టు చేశామని తెలిపారు. గత 23 నెలల్లో మావోయిస్టు అగ్రనేతలతో సహా 2,200 మంది క్యాడర్ ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయినట్టు వివరించారు.

ట్రంప్ మంచి మనస్సు రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష

అమెరికా : అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష పెట్టారు. టర్కీకి చెందిన ఆ రెండు కోళ్లకు క్షమాభిక్ష పెడుతున్నట్లు పేర్కొన్నారు. అధికారం నుంచి దిగిపోయే అమెరికా అధ్యక్షులకు టర్కీ నుంచి కోళ్లను బహుమతిగా పంపుతారు. నూతన అధ్యక్షుడు వాటిని కోసుకొని తినడమో, లేదా క్షమించి వదిలేయడమో చేస్తారు. ఇది గత కొన్నేళ్లుగా వైట్ హౌస్‌లో ఆనవాయితీగా వస్తున్న పద్ధతి. ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైట్ హౌస్ (సంప్రదాయాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు.మంగళవారం వైట్ హౌస్‌లో 'థ్యాంక్స్ గివింగ్ డే' అనే మీట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డొనాల్డ్ ట్రంప్ , మెలానియా దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు 'ది నేషనల్ థ్యాంక్స్ గివింగ్ టర్కీ' వేడుక జరిగింది. శ్వేతసౌధంలోని రోజ్‌గార్డెన్‌లో జరిగిన ఆ కార్యక్రమంలో ట్రంప్ తనదైన శైలికి భిన్నంగా సిరీయస్ గా గడిపారు. ఈ ప్రొగ్రామ్ కు వాడిల్), గోబుల్‌అనే రెండు టర్కీ కోళ్లు ప్రత్యేక అతిథులుగా రావాల్సి ఉంది. అయితే వాడిల్ మాత్రమే ఈ కార్యమక్రమంలో ప్రత్యక్షమైంది. అయినప్పటికీ ఈ రెండు కోళ్లకు ట్రంప్ క్షమభిక్ష ప్రసాదించారు. వాడిల్ కోడిని బాక్స్ నుంచి బయటకు స్వేచ్ఛగా వదిలేశారు. వాడిల్ తో ట్రంప్ దంపతులు కాసేపు సరదాగా గడిపారు.

కర్ణాటక సంక్షోభాన్ని నేను సోనియా రాహుల్ గాంధీ పరిష్కరిస్తాం

కర్ణాటక: 'ముఖ్యమంత్రి మార్పు' అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్? మధ్య ఉన్న టగ్-ఆఫ్-వార్ త్వరలోనే పరిష్కారమవుతుందని చెప్పారు. 'సోనియా, రాహుల్ గాంధీ, తాను కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తాం' అని ఖర్గే స్పష్టం చేశారు. కాగా, రానున్న 48 గంటల్లో రాహుల్-ఖర్గేల సమావేశం జరగనుందని, ఆ తర్వాత, బహుశా శుక్రవారం సిద్ధరామయ్య, డీకేఎస్?లను దిల్లీకి పిలిపించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.రంగంలోకి రాహుల్ గాంధీకర్ణాటక ముఖ్యమంత్రి సీటు కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల మధ్య కొన్నాళ్లుగా టగ్-ఆఫ్-వార్ కొనసాగుతోంది. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ, ఈ సమస్యను

పరిష్కరించేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. 'వేచి ఉండండి. నేను మీకు కాల్ చేస్తా' డీకే శివకుమార్?కు ఓ మెసేజ్ పెట్టారు. దీనితో కర్ణాటక రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే డీకే శివకుమార్? మరోసారి దిల్లీకి వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని కలిసేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది.ముఖ్యమంత్రి సీటు విషయంగా, డీకే శివకుమార్ మంగళవారం అర్ధరాత్రి పీడబ్ల్యూడీ మంత్రి సతీష్ జార్కిహోళితో సమావేశం అయినట్లు సమాచారం. రహస్య ప్రాంతంలో వీరి భేటీ జరిగినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. ఇరువురి మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఇది జరిగినట్లు తెలుస్తోంది. నాయకత్వ మార్పుపై ఊహాగానాలు వెలువడుతున్న వేళ, వీరిద్దరి రహస్య సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

యూనివర్సిటీలో కామెర్లు వ్యాప్తి విద్యార్థులఆందోళన వాహనాలకు నిప్పు

భోపాల్: యూనివర్సిటీలో కామెర్లు వ్యాపించాయి. నాణ్యత లేని ఆహారం, కలుషిత నీటి కారణంగా క్యాంపస్‌లోని విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారు. యాజమాన్యం స్పందించకపో వడంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. విధ్వంసానికి పాల్పడ్డారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. మధ్యప్రదేశ్ సెహోర్‌లోని వీఐటీ యూని వర్సిటీలో ఈ సంఘటన జరిగింది. నాణ్యత లేని ఆహారం, కలుషిత నీరు కారణంగా క్యాంపస్‌లో కామెర్లు వ్యాపిం చినట్లు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం పాలైన కొందరు మరణించినట్లు ఆరోపించారు. యూని వర్సిటీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించలేదని మండిపడ్డారు.కాగా, మంగళవారం రాత్రి వేల వీఐటీ యూనివర్శిటీకి చెందిన సుమారు నాలుగు వేల మంది

విద్యార్థులు నిరసన చేపట్టారు. క్యాంపస్‌లో కామెర్ల వ్యాప్తిపై యాజమాన్యం స్పందించడం లేదని ఆగ్రహించారు. భద్రతా సిబ్బంది తమను కొట్టినట్లు స్టూడెంట్స్ ఆరోపి ంచారు. ఈ నేపథ్యంలో విధ్వంసానికి పాల్పడ్డారు. ప్రాంగణంలోని పలు విభాగాలను ధ్వంసం చేశారు. బస్సులు, కార్లను తగులబెట్టారు. అంబులెన్స్‌ను ధ్వంసం చేశారు.మరోవైపు యూనివర్సిటీలో పరిస్థితి అదుపుతప్పింది. దీంతో ఐదు పోలీస్ స్టేషన్ల నుంచి భారీగా పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పరిస్థితిని అదుపు చేశారు. క్యాంపస్‌లో కలుషిత ఆహారం, నీరు కారణంగా కామెర్ల వ్యాప్తి, విద్యార్థులపై గార్డుల దాడి, విధ్వంసం వంటి సంఘటనలపై పోలీసులు, జిల్లా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.అయితే విద్యార్థులు ఎవరూ కూడా అనారోగ్యంతో మరణిం చలేదని రిజిస్ట్రార్ తెలిపారు. అవాస్తవాలు ప్రచారం చేయవద్దని కోరారు. యూనివర్సిటీలో ఉద్రిక్తతల నేపథ్యంలో నవంబర్ 30 వరకు సెలవు ప్రకటించారు. ఈ నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులు తమ ఊర్లకు బయలుదేరారు

గురువారం, నవంబర్ 27, 2025

TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితీ https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

రాజకీయ రణక్షేత్రాలుగా గ్రామాలు !

గ్రామాల్లో మళ్లీ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలకు సగారా మోగడంతో రాజకీయ హడావిడి జోరందుకుంది. పార్టీ రహితంగానే ఎన్నికలు జరగనున్నప్పటికీ అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే సర్పంచ్ పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో గ్రామాలు ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా పల్లె పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించగా, మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో నిర్వహించే గ్రామ పంచాయతీల పేర్లను యంత్రాంగం ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. కాగా, దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి పార్టీ రహితమే అయినా, పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే ఇప్పటికే ఓసారి సర్కారు చేసిన హడావుడిని నమ్మి ఆశావహులు, భారీగా ఖర్చు చేసి షెడ్యూల్ రద్దు కావడంతో నిరాశ చెందారు. ఇప్పుడు మరోసారి షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. కోర్టులో కేసు ఉందని తెలిసినా సర్కారు చేసిన హడావుడిని నమ్మిన ఆశావహులు, ఇప్పటికే తమ ప్రయత్నాల్లో మునిగి తేలారు. ఆ మేరకు భారీగా ఖర్చు చేశారు. నిజానికి ఎన్నికల నిబంధనల ప్రకారం చూస్తే.. సర్పంచ్, వార్డు మెంబర్ల విషయానికొస్తే ఐదు వేలకు పైగా జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థి 2.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 50వేలు.. అలాగే ఐదు వేల లోపు జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 30వేలలోపు ఖర్చు చేయాలి. అయితే ఆచరణలో జరిగే ఖర్చులకు ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనలకు ఎప్పుడూ పొంతన ఉండదన్న విషయం తెలిసిందే. అయితే సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గుచూపుతారు. కానీ, గతంలోనే షెడ్యూల్ జారీచేయగా, అప్పుడు చాలా మంది అభ్యర్థులు భారీగా ఖర్చు పెట్టారు. తీరా ఆ షెడ్యూల్ రద్దుకావడంతో తీవ్ర నిరాశ చెందారు. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇది లా ఉంటే పల్లెల్లో పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ రహిత ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. గతంలో ఓ మారు నోటిఫికేషన్ విడుదల, రద్దు కావడంతో అప్పటికే సిద్ధంగా ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీకి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు జరుగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తరవాత నిర్వహించాలని నిర్ణయించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే ఎన్నికలు జరుగబోతున్నాయి. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మూడు వారాల సమయంలోనే మొత్తం పక్రియ ముగియనుండంతో గ్రామాలు కేంద్రంగా రాజకీయ పార్టీలు బలాబలాలకు రంగం సిద్ధం అయ్యింది. 27తో తొలి దశ ఎన్నికల పక్రియ మొదలై డిసెంబర్ 17తో మూడో దశ పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. అదికూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పోలింగ్ జరగ నుండడంతో గ్రామాల్లో ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు. డిసెంబర్ 11న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో నామినేషన్ల పర్వం కూడా వెంటనే మొదలయ్యింది. సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇక మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల సంఘం నుంచి ఎన్నికల ప్రకటన ఉంటుందని తెలిసి హడావిడిగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిందని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. మరోవైపు

మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కూడా పంపిణీ చేశారు. కొన్ని చోట్ల రుణాల పంపిణీ సంపూర్ణంగా అందివ్వలేదు. మొత్తానికి చీరల పంపిణీని ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో మహిళా లోకం నుంచి స్పందన ఎలా ఉంటుందన్నది చూడాలి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుం డటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు.తొలి విడతలో ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. రెండో విడతలో పోటీ చేసే వారికి షెడ్యూల్ జారీ నుంచి మొదలు పెడితే అదనంగా నాలుగైదు రోజులు కలిసి వస్తోంది. తుది విడతలో పోటీ చేసే వారికి దాదాపుగా మూడు వారాల సమయం దక్కుతోంది. ప్రచారా నికి అధిక సమయం దక్కడం ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా తుది విడత అభ్యర్థుల్లో ఉంది.

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో హడావిడి



వ్యూహాలు పన్నుతున్న ప్రధాన పార్టీ నేతలు

నిజామాబాద్,నవంబర్26: ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో హడావిడి మొదలయ్యింది. ప్రధాన ప్రతిపక్షం ఇందుకు వ్యూహాలు పన్నుతోంది. అలాగే అధికార కాంగ్రెస్ పట్టుకోసం ప్రయత్నిస్తోంది. బిజెపి కూడా తన పట్టును నిలుపుకునేందుకు సిద్ధంగా ఉంది. మంత్రి వేముల ప్రశాంత రెడ్డి ఇప్పటికే కార్యక్షేత్రంలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి ప్రభుత్వ సలహాదరు సుదర్శన్ రెడ్డి, మరో సలహాదరు షబ్బీర్ అలీలకు ఇద పరీక్ష. ఇక బిజెపి ఎంపి అరవింద్ కూడా తమ పార్టీ కోసం ఎమ్మెల్యేలను కలుపుకుని ముందుకు సాగనున్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహించ నుండడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. గంట విరామం తర్వాత మధ్యాహ్న 2గంటల నుంచి కౌంటింగ్ పక్రియ షురూ అవుతుంది. గతంలోనే ఓ మారు నోటిఫికేషన్ రావడంతో అప్పటికే అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు అదే విధానంతో ముందుకు సాగనున్నారు. నిజామాబాద్ జిల్లాలో 545 పంచాయితీలు, 5022 వార్డులు ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలో 532పంచాయితీలు, 4656 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం బుదవారం మొదలు అయ్యింది. రెండో విడత నవంబర్ 30న, 3వ విడత నామినేషన్ల పర్వం డిసెంబర్ 3న ప్రారంభం కానుంది. తొలి విడతకు, రెండో విడతకు మధ్య రెండు రోజుల సమయం ఉంటుంది. రెండో విడతకు మూడో విడతకు మధ్య కూడా రెండు రోజుల సమయాన్ని ఇచ్చింది. నామినేషన్ల పక్రియ ప్రారంభం నుంచి పోలింగ్, కౌంటింగ్ ముగింపునకు మధ్య 14 రోజుల సమయాన్ని ఎన్నికల సంఘం ఇచ్చింది. నిజామాబాద్ జిల్లాలో మొత్తం మూడు రెవెన్యూ డివిజన్లు ఉండగా మూడు విడతల్లో ఒక్కో విడుత ఎన్నికల్లో చేర్చారు. మొదటి విడుతలో బోధన్ డివిజన్ పరిధిలో బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పొతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, నవీపేట మండలాలున్నాయి. రెండో విడతలో నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ధర్పల్లి, డిచ్‌పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, జక్రాన్‌పల్లి మండలాలు పేర్కొన్నారు. మూడో విడుతలో ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆర్మూర్, ఆలూర్, బాల్కొండ, భీంగల్, డొంకేశ్వర్, కమ్మర్‌పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట, వేల్పూర్, ఏర్గట్ల మండలాలున్నాయి. కామారెడ్డి జిల్లాలో మొత్తం మూడు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. ఇందులో మొదటి విడుతలో కామారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని భిక్కనూర్, బీబీపేట, దోమకొండ, కామారెడ్డి, మాచారెడ్డి, పాల్వంచ, రాజంపేట, రామారెడ్డి, సదాశివనగర్, తాడ్వాయి మండలాలకు పోలిం గ్ ఉంటుంది. రెండో విడుతలో బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని లింగంపేట, నాగిరెడ్డిపేట, గాం ధారి, ఎల్లారెడ్డి, మహ్మద్‌నగర్, నిజాంసాగర్, పిట్లం మండలాలకు ఎన్నికలు ఉంటాయి. మూడో విడుతలో ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, బిచ్కుంద, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లాబాద్, పెద్దకొడప్‌గల్ మండలాలు ఉన్నాయి.

రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో ఎన్నికలు నిలిపివేత

కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల సంఘం ఆదేశాలు

మిగతా గ్రామాల్లో మొదలైన సర్పంచ్ హడావిడి

కరీంనగర్,నవంబర్26: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు నిలి పివేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. రాంచం ద్రాపూర్‌కు అనుబంధంగా ఉన్న కుర్మపల్లి కొత్త పంచాయతీగా ఏర్పాటు కాగా, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని రాంచంద్రాపూర్ గ్రామస్తులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎన్నికల సంఘం ఈ రెండు గ్రామాల్లో ఎన్ని కలు నిలిపివేసింది. జిల్లాల వారీగా మూడు విడుతల్లో జరిగే మం డలాలు కరీంనగర్ జిల్లాలో మొదటి విడుత గంగాధర, రామ డుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ ఉన్నాయి. రెండో విడుతలో చిగురుమామిడి, తిమ్మాపూర్, గన్నేరువరం, మానకొండూర్, శంకరపట్నం,మూడో విడుత వీణవంక, ఇల్లం దకుంట, జమ్మికుంట, హుస్నాబాద్, సైదాపూర్(వీ) ఉన్నాయి.ఇక జగిత్యాల జిల్లాలోదటి విడుత మేడిపల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ఉన్నాయి. రెండో విడుతలో జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, సారంగాపూర్, రాయికల్, బీర్పూర్, మల్యాల, కొడిమ్యాల ఉన్నాయి. మూడో విడుతలో ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో మొదటి విడుత మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, కాల్వశ్రీరాంపూర్ ఉన్నాయి. రెండో విడుతలో పాలకుర్తి, అంతర్గాం, ధర్మారం, జూలపల్లి, మూడో విడుతలో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల

ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడతలో రుద్రంగి, వేములవాడ రూరల్, వేములవాడ, కోనరావుపేట,చందుర్తి, రెండో విడతలో బోయినపల్లి, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, మూడో విడుత గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట ఉన్నాయి.దీంతో ఆయా గ్రామాల్లో అభ్యర్థుల సందడి మొదలయ్యింది. బుధవారం నామినేషన్లు మొదలు కావడంతో తొలిదశ గ్రామాల్లో హడావిడి కనిపించింది.

మళ్లీ పెరిగిన బంగారం ధరలు

విజయవాడ,నవంబర్26: మార్కెట్లో బంగారం ధర మరోమారు బాగానే పెరిగింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములకు రూ.1,27,050కి చేరుకుంది. అదేవిధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,16,460 గాను, 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ. 95, 290 గా ఉంది. వెండి కిలో ధర రూ.100 మేర పెరిగి.. 1,67,100 లుగా ఉంది. ఇటీవల లక్షా 30 వేల మార్క్ దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి.. మళ్లీ పెరుగుతున్నాయి. ఈ ఉదయం 7 గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.1,27,050 ఉంది. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,16,460 ఉంది. వెండి కిలో ధర రూ.1,74,100గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో బంగారం 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.1,27,050. 22 క్యారెట్ల ధర రూ.1,16,460. కిలో వెండి ధర రూ.1,74,100గా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,27,050, 22 క్యారెట్లు రూ.1,16,460. వెండి కిలో ధర రూ.1,67,100

20 నెలల క్రితమే ముగిసిన కాలపరిమితి

హైదరాబాద్,నవంబర్26: 2024 ఫిబ్రవరి ఒకటితో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. రాజ్యాం గంలోని 243(3) (ఏ) ఆర్టికల్ ప్రకారం పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను ఐదేళ్ల పదవీ కాలం ముగిసేలోపే నిర్వహించాల్సి ఉంటుంది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 14(2) ప్రకారం.. పంచాయతీ పాలకవర్గ పదవీకాలం ముగియడానికి మూడు నెలల్లోగా ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నది. పాలకవర్గాల గడువు పూర్తి కావడంతో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘంగతేడాది డిసెంబర్ 14న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. కానీ, ఆచరణలో మాత్రం ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. బీసీ రిజర్వేషన్లు, తదితర అంశాలను సాకుగా చూపి.. పంచాయతీ ఎన్నికల నిర్వహణను ఆలస్యం చేస్తూ వచ్చింది. అయితే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం సాధ్యం కాదని భావించి, తాజాగా పంచాయతీ ఎన్నిలకు పచ్చజెండా ఊపడంతో దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి.

TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
గురువారం,
నవంబర్ 27, 2025

నిప్పులు చెరిగిన సైమన్ హార్మర్ భారత్ ఘోర పరాజయం

గువాహటి టెస్టులో టీమిండియా ఘోరంగా ఓడింది. సౌతాఫ్రికా బౌలర్ సైమన్ హార్మర్ ఆరు వికెట్లు తీసి.. భారత్ ఓటమిని శాసించాడు. రెండో ఇన్నింగ్స్ లో సైమన్ దెబ్బకు భారత్ 140 పరుగులకే కుప్పకూలింది. దీంతో 408 పరుగుల భారీ తేడాతో సౌతాఫ్రికా విజయం సాధించింది. ఈ గెలుపుతో 2-0తో ప్రొటీస్ జట్టు సిరీస్ ను కైవసం చేసుకుంది. 27/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో చివరి రోజు ఆటను ప్రారంభించిన భారత్ చకచకా వికెట్లను కోల్పోయింది. ఆల్ రౌండర్ జడేజా(54బి) ఒక్కడు కాసేపు భారత్ ఓటమిని ఆపగలిగాడు.భారత్ రెండో ఇన్నింగ్స్ లో రవీంద్ర జడేజా54 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అతడి తర్వాత ఆశించిన స్థాయిలో ఎవ్వరూ రాణించలేదు. వాషింగ్టన్ సుందర్16, సాయి సుదర్శన్ 14, జైస్వాల్ 13 పరుగులు చేశారు. కేఎల్ రాహుల్(6), కెప్టెన్ రిషబ్ పంత్(7) మరోసారి విఫలమయ్యారు. ఇక ప్రొటీస్ బౌలర్లలో సైమన్ హార్మర్ఆరు వికెట్లతో చెలరేగాడు. కేశవ్ మహరాజ్ రెండు, యాన్సెన్, ముత్తుస్వామి చెరో వికెట్ దక్కించుకున్నారు. ఇక సమష్టి కృషితో ఆద్యంతం అద్భుతంగా రాణించిన సౌతాఫ్రికా పాతికేళ్ల తర్వాత తొలిసారి భారత్‌లో టెస్టు సిరీస్ గెలవడమే కాదు..వైట్‌వాష్ కూడా చేసింది.రెండో టెస్టు సాగిందిలా.భారత్-సౌతాఫ్రికామధ్య గువాహటి వేదికగా శనివారం రెండో టెస్టు మొదలైంది. టాస్ గెలిచిన సఫారీలు ఆది నుంచే ఆధిపత్యం కనబరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోరు సాధించిన సౌతాఫ్రికా జట్టు.. అనంతరం టీమిండియాను 201 పరుగులకే ఆలౌట్ చేసింది. తొలి ఇన్నింగ్స్ లో పేసర్ మార్కో యాన్సెన్ ఆరు వికెట్లతో సత్తా చాటి.. ప్రొటీస్ జట్టుకు 288 పరుగుల భారీ ఆధిక్యం లభించడంలో కీలక పాత్ర పోషించాడు.ఆ తర్వాత భారత్ ను ఫాలో ఆన్ ఆడించకుండా దక్షిణాఫ్రికా మళ్లీ బ్యాటింగ్ చేసింది. నాలుగో రోజు 260 పరుగులు చేసిన తర్వాత ప్రొటీస్ జట్టు తమ ఇన్నింగ్స్ డిక్లేర్ చేసి.. టీమిండియాకు 549 పరుగుల (తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 288ం రెండో ఇన్నింగ్స్ స్కోర్ 260) భారీ లక్ష్యాన్ని విధించింది. ఇక లక్ష్య ఛేదనకు దిగిన టీమిండియాకు (13)ను యాన్సెన్ వెనక్కి పంపగా.. కేఎల్ రాహు ల్ (6)ను సైమన్ హార్మర్ అవుట్ చేశాడు. ఇలా నాలుగో రోజే భారత్ ఓటమి.. ఐదో రోజు తొలి సెషన్ లోనే పరిపూర్ణమైంది.

ఎల్‌పీజీ నుంచి పన్ను వరకు.డిసెంబర్ 1 నుంచి మారనున్న మార్పులు ఇవే!

నవంబర్ ముగియనుంది. డిసెంబర్ నెల ప్రారంభం కానుంది. ఈ నెలాఖరుతో అనేక ముఖ్యమైన పనులకు గడువులు కూడా సమీపిస్తున్నాయి. ఈ పనులకు గడువు నవంబర్ 30. అంతకు ముందే వాటిని పూర్తి చేయడం చాలా ముఖ్యం. కొత్త నెల ప్రారంభం కాగానే కొన్ని విషయాలలో నియమ నిబంధనలు మారుతూ ఉంటాయి. కొన్ని విషయాలు ఉపశమనం కలిగిస్తుంటే.. మరికొన్ని ఆర్థికంగా ప్రభావం పడుతుంది. కొత్త నిబంధనలు సాధారణ ప్రజలకు సంబంధించినవే ఉంటాయి.ఏకీకృత పెన్షన్ పథకం గడువు తేదీ:మీరు ప్రభుత్వ ఉద్యోగి అయితే, కొత్త యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌కు మారాలనుకుంటే మీకు నవంబర్ 30 వరకు సమయం ఉంది. డిసెంబర్ 1 నుండి ని ఎంచుకునే ఎంపిక నిలిపివేస్తారు. అందుకే %చీూ% నుండి %ఖూ% కి మారాలనుకునే ఉద్యోగులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి. ఈ గడువును మొదట సెప్టెంబర్ 30గా నిర్ణయించారు. కానీ తరువాత నవంబర్ 30 వరకు పొడిగించారు.రైల్వే కీలక నిర్ణయం.. ఇక 200 కి.మీ వేగంతో పరుగెత్తనున్న ఆ రైళ్లు!టీడీఎస్ స్టేట్‌మెంట్ సమర్పించడానికి చివరి తేదీ:అక్టోబర్ 2025లో మీ లావాదేవీలలో దేనిపైనైనా సెక్షన్ 194, లేదా 194%ూ% సమర్పించడంలో విఫలమైతే జరిమానాలు, వడ్డీ రెండూ విధించవచ్చు.ఎల్‌పిజి సిలిండర్ ధరలు:ప్రతి నెలా మొదటి తేదీ మాదిరిగానే కొత్త %ఖూ+% సిలిండర్ ధరలు డిసెంబర్ 1న అమలులోకి వస్తాయి. నవంబర్ 1న, 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.6.50 వరకు తగ్గించాయి. డిసెంబర్‌లో ధరలు మరింత పెరగవచ్చు లేదా తగ్గవచ్చువిమాన టికెట్ల ధరల్లో మార్పులు:ప్రతి నెలా మొదటి తేదీన (ఏవియేషన్ టర్బైన్ ఇంధనం) ధర కూడా సవరిస్తుంటుంది. డిసెంబర్‌లో ఖరీదైనది అయితే, విమాన టిక్కెట్లు కూడా పెరగవచ్చు. ఇది చౌకగా మారితే ప్రయాణికులకు కొంత ఉపశమనం లభించవచ్చు.ఐటీఆర్ దాఖలుకు చివరి తేదీసెక్షన్ 92%ఙ% కింద పత్రాలను సమర్పించాల్సిన పన్ను చెల్లింపుదారులకు నవంబర్ 30 కూడా చివరి తేదీ. మీ వ్యాపారం లేదా ఆదాయం అంతర్జాతీయ లావాదేవీలను కలిగి ఉంటే మీ %ఁ=% దాఖలును ఆలస్యం చేయడం వలన గణనీయమైన నష్టాలను ఎదుర్కొవాల్సి ఉంటుంది. పన్ను పత్రాలను దాఖలు చేసినా, పెన్షన్లను అప్‌డేట్ చేసినా లేదా ప్రభుత్వ పథకాన్ని ఎంచుకున్నా, నవంబర్ 30 అన్ని పనులకు సాధారణ గడువు. ఈ గడువు ముగిసిన తర్వాత డిసెంబర్ 1 నుండి చాలా పనులు పనిచేయడం ఆగిపోతాయి. అప్పుడు మీకు జరిమానా విధించవచ్చు.

మళ్లీ వరల్డ్ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా రోహిత్ శర్మ

ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి నెంబర్ స్థానానికి చేరుకున్నాడు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ రాడిల్ మిచెల్‌ను అధిగమించి నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. గత రెండు మ్యాచుల్లో రేటింగ్ పాయింట్లు తగ్గడంతో రాడిల్ ర్యాంకు దిగజారింది. త్వరలోనే దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ప్రారంభం కానున్న క్రమంలోనే రోహిత్ అగ్రస్థానానికి దూసుకెళ్లాడు. రోహిత్ నంబర్ వన్ స్థానాకి చేరుకోవడంతో టీమిండియా అభిమానులు జట్టుకు శుభ సంకేతంగా భావిస్తున్నారు. ఇక ర్యాంకుల్లో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 4వ స్థానంలో, విరాట్ కోహ్లీ 5వ స్థానంలో, శ్రేయాస్ అయ్యర్ ఒక ర్యాంకు దిగజారి 9వ స్థానానికి చేరుకున్నాడు.మిచెల్ అగ్రస్థానాన్ని కోల్పోయినప్పటికీ న్యూజిలాండ్ ఇతర ప్లేయర్స్ రాణించారు. ఇక బౌలర్లలో మిచెల్ శాంట్నర్, మాట్ హెన్రీల అద్భుత ప్రదర్శన చేయడంతో ర్యాంకులు పెరిగాయి. శాంట్నర్ 6వ స్థానం, హెన్రి 10వ స్థానంలో నిలిచాడు. జింబాబ్వే స్టార్ ఆటగాడు సికందర్ రజా తొలిసారిగా టీ20 అంతర్జాతీయ ఆల్ రౌండర్ ర్యాంకింగ్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకొని చరిత్ర సృష్టించాడు. ట్రై-సిరీస్‌లో అతని ఆల్ రౌండ్ ప్రదర్శన చేసి అందరి ప్రశంసలు అందుకున్నాడు. టెస్టుల్లో బౌలర్స్, ఆల్‌రౌండర్ల ర్యాంకుల్లో ర్యాంకులు మారాయి.ఇంగ్లండ్‌కు చెందిన ఓలీ పోప్ ఇప్పుడు 24వ స్థానానికి చేరుకున్నాడు. బంగ్లాదేశ్‌కు చెందిన తైజుల్ ఇస్లాం 15వ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టెస్ట్ బౌలర్లలో 5వ స్థానానికి ఎగబాకాడు. ఆల్ రౌండర్ల జాబితాలో బెన్ స్టోక్స్ రెండవ స్థానానికి చేరగా.. ఆల్‌రౌండర్ల జాబితాలో చెందిన రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇదిలా ఉండగా.. ఇటీవల రోహిత్ శర్మకు అరుదైన గౌరవం దక్కింది. రాబోయే టీ20 ప్రపంచ కప్-2026కి ఐసీసీ అతన్ని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. ఈ టోర్నమెంట్ భారత్-శ్రీలంక వేదికగా జరుగనున్నది. రోహిత్ ఇప్పటివరకు తొమ్మిది టీ20 ప్రపంచ కప్‌లలో ఆడాడు. ఇందులో 2024లో టీమిండియా టైటిల్ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. 47 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో 1,220 పరుగులు చేసిన రోహిత్ ఈ కొత్త పాత్ర పోషించనున్నాడు.

భారీగా పడిపోయిన బిట్ కాయిన్ ధర.

ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్, మూడు సంవత్సరాలలో అతిపెద్ద నెలవారీ క్షీణతను ఎదుర్కొంటోంది. ఈ నెలలో ఇప్పటివరకు డిజిటల్ టోకెన్ 21 శాతానికి పైగా పడిపోయింది. గతంలో జూన్ 2022లో బిట్‌కాయిన్ 20 శాతానికి పైగా క్షీణించింది. దీంతో పెట్టుబడిదారులు ఒక్కో బిట్‌కాయిన్‌పై సుమారు 22,700 డాలర్లు, మన కరెన్సీలో రూ.20 లక్షలకు పైగా నష్టపోయారు. ఈ క్షీణత ప్రధానంగా నిరంతర ద్రవ్యత పెరుగుదల, ఊహాజనిత ఆస్తులలో రిస్క్ విముఖత కారణంగా ఉంది. అనేక ప్రధాన ఆల్ట్‌కాయిన్‌లు కూడా పడిపోయాయి, ఇది క్రిప్టో మార్కెట్‌లో మొత్తం తిరోగమనాన్ని మరింత తీవ్రతరం చేసింది. నవంబర్ 25వ తేదీ మంగళవారం, ప్రముఖ క్రిప్టోకరెన్సీ ఏడు నెలల కనిష్ట స్థాయికి చేరిన తగ్గుదల నుండి కోలుకున్న తర్వాత దాదాపు 86,800 డాలర్ల వరకు ట్రేడ్ అయింది. సహ వ్యవస్థాపకుడు, అయిన అవినాష్ శేఖర్ మాట్లాడుతూ.. క్రిప్టో మార్కెట్ లోతైన సంక్షోభం, ఎంపిక చేసిన రికవరీ సంకేతాల మధ్య సమతుల్యతను కలిగి ఉందని అన్నారు. ఇటీవలి క్రిప్టో మార్కెట్ క్షీణత అదనపు లివరేజ్‌ను తగ్గించింది, లిక్విడిటీని తగ్గించింది, అయితే ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో మార్పులు, కొత్త %జుఖీ%ల జారీ నిరంతరం ప్రవాహాలను పెంచుతున్నాయి. ఈ క్షీణత వెనుక గల కారణాలను మనం వివరిస్తాము.కాయిన్‌గెకో డేటా ప్రకారం.. అక్టోబర్ ప్రారంభం నుండి బిట్‌కాయిన్ బాగా పడిపోయింది, దాదాపు 1,26,000 డాలర్ల గరిష్ట స్థాయి నుండి 82,200 డాలర్ల కంటే తక్కువకు పడిపోయింది. విశ్లేషకుల ప్రకారం.. దీర్ఘకాలిక పెట్టుబడిదారులు లాభాలను బుక్ చేస్తూనే ఉన్నారు. ఈ నెలలో దాదాపు 800,000 బిట్‌కాయిన్‌లను విక్రయించారు. జనవరి 2024 తర్వాత ఇప్పటివరకు ఇదే అతిపెద్ద అమ్మకాల వేవ్.

పాకిస్తాన్ కాదు ఆ జట్టు పైనే పగ 2026 టీ20 ప్రపంచకప్‌లో ఫైనల్‌లో సూర్యకుమార్ టార్గెట్ అదే

భారత క్రికెట్ టీమ్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఒక కీలకమైన విషయాన్ని బయటపెట్టారు. 2023 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ సారథ్యంలోని అద్భుతమైన టీమ్ వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచి, అహ్మదాబాద్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. ఇప్పుడు సరిగ్గా అదే చోట వచ్చే ఏడాది జరగబోయే టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో కూడా ఆస్ట్రేలియాతోనే తలపడాలని తాను కోరుకుంట ున్నట్లు సూర్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గతం మర్చిపోకుండా పగ తీర్చుకోవాలనే లక్ష్యం భారత ఆటగాళ్లలో ఇంకా బలంగా ఉందని ఈ మాటలు స్పష్టం చేస్తున్నాయి.మంగళవారం జరిగిన ప్రకటనలో 2026 టీ20 ప్రపంచకప్‌కు సంబంధించిన గ్రూపుల వివరాలు వెల్లడయ్యాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న భారత్‌ను పాకిస్తాన్, అమెరికా, నెదర్లాండ్స్, నమీబియాతో కలిపి గ్రూప్ %ూ%లో ఉంచారు. మరోవైపు, ఆస్ట్రేలియా టీమ్‌ను శ్రీలంక, ఐర్లాండ్, జింబాబ్వే, ఒమన్తో కూడిన గ్రూప్ %దీ%లో చేర్చారు. ఈ గ్రూపుల ప్రకటనతో పాటు టోర్నమెంట్‌కు సంబంధించిన వేదికలు, మ్యాచ్ షెడ్యూల్ వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. సూర్యకుమార్ యాదవ్‌ను వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో ఏ జట్టుతో తలపడాలనుకుంటున్నారు అని ప్రశ్నించగా, ఆయన ఏ మాత్రం ఆలస్యం చేయకుండా "అహ్మదా బాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం, ఆస్ట్రేలియా" అని సమాధానం ఇచ్చారు. 2023 ఫైనల్ ఓటమి భారత ఆటగాళ్ల మనసుల్లో ఎంత బలంగా ఉందో ఈ సమాధానం ద్వారా అర్థమవుతోంది. గత ఓటమికి ప్రతీకారం తీర్చుకునే గొప్ప అవకాశం కోసం వారు ఎదురుచూస్తున్నారు. సూర్యకుమార్ యాదవ్ మాటలకు భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా మద్దతు పలికారు. ఇటీవల ముగిసిన ప్రపంచకప్ సెమీ-ఫైనల్‌లో హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత జట్టు ఆస్ట్రేలియాను ఓడించి, ఆ తర్వాత టైటిల్ గెలుచుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆస్ట్రేలియానే మాకు ఇష్టమైన ప్రత్యర్థి. మేము ఎవరినైనా ఓడించాలనుకుంటే, అది ఆస్ట్రేలియా మాత్రమే. ఎందుకంటే, అలాంటి ఆటలే మనకు ఎక్కువ కాలం గుర్తుండిపోతాయని ఆమె చెప్పారు. గతంలో రెండు ఐసీసీ టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియాను భారత్ ఓడించినా, ప్రపంచ కప్ ఫైనల్ ఓటమి మాత్రం వారికి ఒక సవాలుగా నిలిచింది.

ఇంకా ఐటీ రిటర్న్స్ రాలేదా అయితే ఈ తప్పు జరిగి ఉంటుంది వెంటనే ఇలా చేయండి

ఆదాయపు పన్ను రిటర్నులు (%ఁ=%) దాఖలు చేసే సీజన్ ముగిసింది. కానీ కొంతమంది పన్ను చెల్లింపుదారులకు ఇంకా ఐటీ రిఫండ్స్ అందలేదు. ఐటీ రిటర్న్స్‌ను సకాలంలో దాఖలు చేసి, ఈ-వెరిఫికేషన్ ప్రాసెస్ పూర్తి చేసినప్పటికీ ఇప్పటి వరకు ఐటీ రిఫండ్స్ రాకుంటే మీ రీఫండ్ నిలిచిపోయిందా? లేదా ఫారమ్‌లో పొరపాటు జరిగిందా? అనే విషయాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. కొన్నిసార్లు రీఫండ్ ఆలస్యం అనేది సాధారణ ప్రక్రియలో భాగమే కావచ్చు. కానీ ఆలస్యం ఎందుకు అవుతుందో ఇప్పుడు కేవలం మీ స్మార్ట్‌ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ఉపయోగించి మీ ఇంటి నుంచే తెలుసుకోవచ్చు. అది ఎలాగో ఇప్పుడు చూద్దాం..మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో మీ వాస్తవ పన్ను బాధ్యత కంటే ఎక్కువ పన్ను చెల్లించినప్పుడు, అది %ణూ%, ముందస్తు పన్ను లేదా స్వీయ-అంచనా పన్ను రూపంలో అయినా, ఆదాయపు పన్ను శాఖ గణన తర్వాత అదనపు మొత్తాన్ని మీకు తిరిగి ఇస్తుంది. సాధారణంగా మీరు మీ రిటర్న్‌ను ఇ-వెరిఫై చేసిన తర్వాత, రీఫండ్ ప్రాసెస్ పూర్తి చేస్తారు. 4 నుండి 5 వారాలలోపు మీ బ్యాంక్ ఖాతాకు నేరుగా జమ అవుతుంది. డిపార్ట్‌మెంట్ ప్రక్రియ చాలా వేగంగా, మరింత పారదర్శకంగా మారింది. అయితే ఈ గడువు దాటిపోయి డబ్బు రాకపోతే, మీరు వెంటనే స్థితిని తనిఖీ చేయాలి.మీ రిటర్న్స్ స్థితిని తనిఖీ చేయడానికి ఆదాయపు పన్ను శాఖ ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో చెక్ చేయొచ్చు. ఈ పద్ధతి మీకు స్థితిని అందించడమే కాకుండా ఏవైనా సమస్యలకు పరిష్కారాలను కూడా సూచిస్తుంది.మొదటి పద్ధతి.ముందుగా అధికారిక ఇ-ఫైలింగ్ పోర్టల్‌కి వెళ్లండి.మీ పాన్ నంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్ ఉపయోగించి లాగిన్ అవ్వండి.డాష్‌బోర్డ్ తెరిచినప్పుడు 'ఈ-ఫైల్' మెనుపై క్లిక్ చేసి, 'ఆదాయపు పన్ను రిటర్న్స్' ఎంచుకోండి.దీని తర్వాత 'సబ్మిట్ చేసిన రిటర్న్స్' ఆప్షన్‌కు వెళ్లండి.అక్కడ మీరు దాఖలు చేసిన అన్ని రిటర్న్స్‌లను మీరు చూస్తారు. ప్రస్తుత ఆలస్యం అనేది సాధారణ ప్రక్రియలో భాగమే కావచ్చు. కానీ ఆలస్యం అసెస్‌మెంట్ సంవత్సరాన్ని ఎంచుకుని, వీవ్ డీటెలయిల్స్‌పై క్లిక్ చేయండి. ప్రాసెస్ ఎక్కడి వరకు వచ్చింది అనే మొత్తం వివరాలు వచ్చేస్తాయి.రెండవ పద్ధతి.మీరు సుదీర్ఘమైన లాగిన్ ప్రక్రియను నివఆదాయపు పన్ను రిటర్నులు (%ఁ=%) దాఖలు చేసినా ఇంకా రీఫండ్ అందలేదా? మీ ఐటీ రీఫండ్ ఆలస్యం కావడానికి గల కారణాలను, దాని ప్రస్తుత స్థితిని ఆన్‌లైన్‌లో ఎలా తనిఖీ చేయాలో రెండు పద్ధతుల్లో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.ారించాలనుకుంటే, వెబ్‌సైట్ ఒక త్వరిత ఎంపిక. రీఫండ్ ట్రాకింగ్ పేజీని సందర్శించి, మీ పాన్ నంబర్, అసెస్‌మెంట్ సంవత్సరాన్ని నమోదు చేయండి. 'ప్రొసీడ్' క్లిక్ చేయడం ద్వారా రీఫండ్ బ్యాంకర్‌కు పంపబడిందో లేదో మీకు తెలుస్తుంది.బ్యాంక్ ఖాతాను లింక్ చేయకపోయినా, పాన్-ఆధార్ లింక్ లేకపోయినా, బ్యాంక్ విలీనం కారణంగా మీ %ఁఖీజ% కోడ్ మారి ఉంటే, మీరు దాన్ని అప్డేట్ చేయ కున్నా కూడా రిటర్న్స్ రాకపోవచ్చు. అవన్నీ ఒకసారి మళ్లీ చెక్ చేసుకోండి

అన్ని కుదిరితే డెఫినెట్‌గా చిరంజీవి గారితో సినిమా చేస్తా

కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా' తో అలరించబోతున్నారు. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. వివేక్ %�డ% మెర్విన్ స్వరపరిచిన ఈ సినిమా సంగీతం ఇప్పటికే అందరినీ ఆకట్టుకుంది. నాలుగు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా మారాయి. ట్రైలర్ అద్భుతమైన రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలని భారీగా పెంచింది. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలోకి వస్తుంది. ఈ సందర్భంగా కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.ఈ కథ విన్నప్పుడు మీ రియాక్షన్ ఏమిట-ఈ కథని ఒక ప్రేక్షకుడిగా విన్నాను. స్టోరీ చెప్పగానే ఫ్యాన్స్ కి కనెక్ట్ అయిపోయాను. ఇందులో చాలా అద్భుతమైన ఎమోషన్ ఉంది. అందరి జీవితంలో ఇలాంటి ఎమోషన్ వుంటుంది. అది నాకు ఎమోషనల్ గా చాలా కనెక్ట్ అయ్యింది. అసలు అభిమానులు ప్రేమకు లాజిక్ వుండదు. ఎందుకు ఇంతగా ప్రేమిస్తారు? దానికి మనం అర్థాలమేనా? అనిపిపిస్తుంటుంది కదా. అందుకు నేను బాగా కనెక్ట్ అయ్యాను.ఫాన్స్ తో మీకు మెమోరియల్ గా ఉండే మూమెంట్స్ ఏమైనా ఉన్నాయా?-చాలా ఉన్నాయి. నేను నా బర్త్ డే(సెప్టెంబర్ 18)ని ఫ్యాన్స్ డే గా అనౌన్స్ చేశాను. ఆ రోజంతా వాళ్లదే. ఎంతో మంది ఫ్యాన్స్ వచ్చి లక్షల్లో ఖర్చు పెట్టి పెద్ద పెద్ద వేడుకల చేస్తారు. పెద్ద కటౌట్లుపెడతారు. సింహాసనం మీద కూర్చో పెడతారు. పూలతో అభిషేకం చేస్తారు. నేను ఎంత వద్దని చెబుతున్నా.. ఈరోజు మాదే అంటారు. వాళ్ళ అభిమానానికి అవధులు లేవు.సూపర్ స్టార్ సూర్య క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?-ఒక స్టార్ జీవితం ఎలా ఉంటుందో అలానే ఉంటుంది. ఫ్యాన్స్ క్రేజ్, అప్ అండ్ డౌన్స్ అన్నీ ఉంటాయి. హ్యూమన్ ఎమోషన్స్, ప్రేమ, రిచ్ పూర్ కి మధ్య ఉండే ఒక సంఘర్షణ ఎలివేషన్స్ అన్ని కమర్షియల్ యాంగిల్ లో చేసిన సినిమా ఇది. అవన్నీ సినిమాకి అద్భుతంగా కలిసి వచ్చాయి. ఒక స్టార్ కి అభిమానికి మధ్య ఉండే ఎమోషన్ ని చాలా అద్భుతంగా చెప్పారు. అది చాలా కొత్తగా అనిపిస్తుంది.-మైత్రి రవి గారు డైరెక్టర్ మహేష్ బాబు గారు వచ్చి ఈ కథ చెప్పారు. వాళ్లు చెప్తున్నప్పుడే చాలా అద్భుతంగా కనెక్ట్ అయ్యాను. ఒక్కొక్క డైలాగ్ మనసును హత్తుకునే లాగా ఉంది. ప్రతి సీనుకు మధ్య ఉండే కనెక్షన్ అద్భుతం.-ఇలాంటి మంచి సినిమా చేసినందుకు మైత్రి మూవీ మేకర్స్ కి థాంక్యూ చెప్పాలి. ఈ సినిమాలో నేను భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. ఫ్యాన్స్ కి ఏదైనా చెప్పాలని ఒక కోరుకుంటుంది. అది ఈ సినిమాతో దొరికినందుకు చాలా సంతోషంగా ఉంది.మీ ఫస్ట్ డే ఫస్ట్ షో ఎక్స్ పీరియన్స్ గురించి?-నేను అందరూ సినిమా చూడకుండా నా కోసం బయటికి వచ్చేశారు. అసలు అది డిఫరెంట్ స్ట్రీమ్ ప్లే వున్న సినిమా. ఆడియన్స్ సినిమా మిస్ అవుతారనే ఫీలింగ్ కలిగింది. అప్పటినుంచి థియేటర్ కి వెళ్ళడం ఆపేశాను.-చిన్నప్పుడు సినిమా చూడటం పెద్ద విషయం. అదొక గ్రేట్ ఎక్స్ పీరియన్స్. ఏడాదికి ఒకసారి వెళ్ళడమే గొప్ప. నేను సినిమాల్లోకి వచ్చిన తర్వాత రజనీకాంత్ గారు, చిరంజీవి గారి సినిమాలి ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేవడానికి. నాగార్జున గారి శివ సినిమా కూడా ఫస్ట్ డే ఫస్ట్ షో చూశాను.రామ్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?-రామ్ గారు ఎక్స్ట్రార్డినరీ ఎనర్జిటిక్ పెర్ఫార్మర్. ఇంటర్వెల్ సీక్వెన్స్ లో ఆయన యాక్షన్ చూస్తే గూజ్ బంప్స్ వస్తాయి. ఆ సీన్ మీరు చూసినప్పుడే మీరే చెప్తారు. ఆయన రియల్ గా ఒక ఫ్యాన్ లాగా నటించారు. ఒక స్టార్ అయి ఉండి అలా నటించడం అంత ఈజీ కాదు. ఒక అభిమానిలో ఉండే అమాయకత్వం ఎనర్జీ మాస్ అన్ని అద్భుతంగా కనిపించాయి. ఒక స్టార్ కి అభిమానికి మధ్య ఉండే కనెక్షన్ డివైన్. అలాంటి ఒక ఎమోషన్ ని ఆయన పండించిన విధానం అద్భుతం .భాగ్యశ్రీ గారితో మీకు కాంబినేషన్ సీన్స్ ఉన్నాయా?ఉన్నాయి. ఇందులో రామ్ గారు భాగ్యశ్రీ గారి మధ్య కెమిస్ట్రీ చాలా అద్భుతంగా వర్క్ అయింది. ఒక రెట్రో ఫీలింగ్ ని కలిగించే ఆ లవ్ స్టోరీ హార్ట్ టచ్చింగ్ గా ఉంటుంది. నేటివిటీని అద్భుతంగా తీసుకువచ్చారు.డైరెక్టర్ గారికి హ్యాట్సాఫ్ చెప్పాలి.చిన్న చిన్న డీటెయిల్స్ మీద చాలా చక్కని వర్క్ చేశారు.సినిమా పాటలు కూడా చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది కదా?-నాలుగు పాటలు జనాల్లోకి అద్భుతంగా వెళ్ళాయి. ఇందులో ఒక బ్యాగ్రౌండ్ సాంగ్ వస్తుంది. అది కూడా మంచి బీట్ లో చేశారు. కొన్ని సినిమాలకి అన్ని చక్కగా కుదురుతాయి. ఈ సినిమా కూడా మంచి మ్యూజిక్, ఫోటోగ్రఫీ, మంచి ఆర్టిస్టులు, మంచి ప్రొడక్షన్ హౌస్ అందరు కూడా కలిసికట్టుగా మంచి వర్క్ ఇచ్చారు.

హాఫ్ శారీలో ఎంత సక్కగుందో! తెలుగింటి యాంకరమ్మ స్రవంతి

టీవీ ప్రోగ్రామ్స్, షోస్, ఈవెంట్లతో ప్రస్తుతం బిజి బిజీగా ఉంటోంది యాంకర్ స్రవంతి చొక్కారపు. అదే సమయంలో సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటోందీ అందాల తార. తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోలు వైరల్ గా మారాయి. నెటిజన్లను అమితంగా ఆకట్టుకున్నాయి. టాలీవుడ్‌లో స్టార్ యాంకర్ స్రవంతి చొక్కారపు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన ముద్దు ముద్దు మాటలతో మైమరిపించే ఈ ముద్దుగుమ్మకు భారీగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. టాలీవుడ్‌లో స్టార్ యాంకర్ స్రవంతి చొక్కారపు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన ముద్దు ముద్దు మాటలతో మైమరిపించే ఈ ముద్దుగుమ్మకు భారీగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో స్రవంతికి మంచి క్రేజ్ ఉంది. ఆమె షేర్ చేసే ఫొటోలు, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుంది.ముఖ్యంగా సోషల్ మీడియాలో స్రవంతికి మంచి క్రేజ్ ఉంది. ఆమె షేర్ చేసే ఫొటోలు, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుంది. గతంలో బిగ్ బాస్ తెలుగు రియాలిటీ టీషోలో కంటెస్టెంట్ గా పాల్గొంది స్రవంతి. విజేతగా నిలవపోయినా తన అందం, ఆట తీరుతో బుల్లితెర ఆడియెన్స్ మనసులు గెల్చుకుంది.గతంలో బిగ్ బాస్ తెలుగు రియాలిటీ టీషోలో కంటెస్టెంట్ గా పాల్గొంది స్రవంతి. విజేతగా నిలవపోయినా తన అందం, ఆట తీరుతో బుల్లితెర ఆడియెన్స్ మనసులు గెల్చుకుంది. ప్రస్తుతం టీవీ షోస్, ప్రోగ్రామ్స్ తో పాటు ఎక్కువగా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లలో ఎక్కువగా కనిపిస్తోందీ అందాల తార. ఆ మధ్యన ప్రేమలేఖ అనే ఓ సినిమాలోనూ నటించింది స్రవంతి. ప్రస్తుతం టీవీ షోస్, ప్రోగ్రామ్స్ తో పాటు ఎక్కువగా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లలో ఎక్కువగా కనిపిస్తోందీ అందాల తార. ఆ మధ్యన ప్రేమలేఖ అనే ఓ సినిమాలోనూ నటించింది స్రవంతి. ఇదిలా ఉంటే తాజాగా తన ఇన్ స్టా గ్రామ్ లో కొన్ని ఫొటోలు షేర్ చేసింది స్రవంతి. అందులో హాఫ్ శారీ ధరించిన ఆమె అచ్చమైన పదహారణాల తెలుగమ్మాయిలా ఎంతో అందంగా కనిపించింది.ఇదిలా ఉంటే తాజాగా తన ఇన్ స్టా గ్రామ్ లో కొన్ని ఫొటోలు షేర్ చేసింది స్రవంతి. అందులో హాఫ్ శారీ ధరించిన ఆమె అచ్చమైన పదహారణాల తెలుగమ్మాయిలా ఎంతో అందంగా కనిపించింది.ప్రస్తుతం యాంకర్ స్రవంతి చొక్కారపు షేర్ చేసిన హాఫ్ శారీ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ప్రస్తుతం యాంకర్ స్రవంతి చొక్కారపు షేర్ చేసిన హాఫ్ శారీ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

ఫ్యాన్స్ ని హర్ట్ చేసి సారీ చెప్పిన డైరెక్టర్

టాలీవుడ్‌లో ఫ్యాన్ వార్స్ కొత్తేం కాదు. ఒక స్టార్? హీరో సినిమా విడుదలైనప్పుడు మరొక హీరో ఫ్యాన్స్? కామెంట్స్? చేయడం, నెగెటివ్? రివ్యూస్? ఇస్తూ సినిమా గురించి తక్కువ చేసి మాట్లాడటం చేస్తూ ఉంటారు. అయితే అవన్నీ ఫ్యాన్స్? వరకేగానీ మేమంతా మంచి స్నేహితులం అంటూ స్టార్? హీరోలందరూ పలు సందర్భాల్లో చెబుతూనే ఉన్నారు. కానీ డైరెక్టర్ మారుతి ఒక్క కామెంట్‌తో ఇద్దరు టాప్ స్టార్స్ ప్రభాస్, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మధ్య భారీ యుద్ధానికి తెరతీశారు. అసలు మారుతి ఏమన్నారు? ఎందుకు క్షమాపణ చెప్పారు?'ది రాజా సాబ్' చిత్రం ఫస్ట్ సింగిల్ 'రెబల్ సాబ్' లాంచ్ ఈవెంట్‌లో మారుతి మాటలు వివాదానికి దారితీశాయి. ఆ వీడియో క్లిప్? సోషల్ మీడియా హల్‌చల్ చేయడంతో ఎన్టీఆర్? ఫ్యాన్స్? మారుతిపై మండిపడుతున్నారు. 'ది రాజా సాబ్?' సినిమాలో నటిస్తున్న ప్రభాస్?ను పొగుడుతూ మాట్లాడిన మాటలు ఎన్టీఆర్ ఫ్యాన్స్‌ను హర్ట్? చేశాయి. రొమాంటిక్ హారర్ కామెడీ 'ది రాజా సాబ్' 2026 సంక్రాంతికి రిలీజ్ కానుంది. మారుతి స్పీచ్‌లో ప్రభాస్ పట్ల అభిమానం బాంబులా బాస్ట్ అయింది.'నేను రెబల్ యూనివర్సిటీలో చదువుకుంటున్నాను. ప్రభాస్ నా టాలెంట్‌ను గుర్తించి యూనివర్సిటీలోకి జాయిన్ చేసుకున్నాడు. ప్రభాస్ ఫోటో జేబులో పెట్టుకునే ఎవరైనా టాప్ డైరెక్టర్ అవుతాడు' అంటూ ప్రభాస్?ను హైలైట్ చేశారు. ఆ తర్వాత 'రేపు పండక్కి ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తారు అని నేను చెప్పను%ౌ% ఎందుకంటే ప్రభాస్ కటౌట్‌కి అవి చాలా చిన్న మాటలు' అన్నారు మారుతి. ఈ మాటలు ప్రభాస్ ఫ్యాన్స్‌కి జాయ్ ఇచ్చాయి వీడియోలు వైరల్ అయ్యాయి. కానీ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కి ఇది రెడ్ ఫ్లాగ్?లా పని చేసింది! ఇప్పుడు మారుతి క్షమాపణ చెప్పినా, వివాదం ఆగడం లేదు.ఎందుకంటే 'కాలర్ ఎగరేయడం' అంటే టాలీవుడ్‌లో ఎన్టీఆర్ సంబంధిత ఐకానిక్ గెస్చర్. 'దేవర' ప్రమోషన్స్, 'వార్ 2' ఈవెంట్స్‌లో ఎన్టీఆర్ కాలర్‌ను ఎత్తి ఎగరేసి మాట్లాడారు. దీన్ని ప్రభాస్ కటౌట్‌తో కంపేర్ చేయడం 'చిన్న మాటలు' అని చెప్పడం ఎన్టీఆర్ లెగసీకి అగౌరవంగా ఎన్టీఆర్? ఫ్యాన్స్ ఫీల్ అయ్యారు. 'ఒక హీరోని ఎత్తిచూపడానికి ఇంకొక హీరోను తగ్గించే హక్కు ఎవరికీ లేదు!' అని ఒకరు, 'పెద్ద హీరోతో సినిమా కుదిరింది కాబట్టి ఇంత అహంకారం వచ్చిందా?' అని మరొకరు కామెంట్ చేశారు. 'మారుతి మాటలు ప్రభాస్ మ్యూజిక్ గురించి మాత్రమే!' అంటూ ప్రభాస్ ఫ్యాన్స్ కౌంటర్ ఇచ్చారు. ఈ వాదన ఫ్యాన్స్? వార్?కి దారితీసింది.మారుతి త్వరగా రియాక్ట్ అవుతూ తన %శ% (ట్విట్టర్)లో పోస్ట్ చేసి క్షమాపణ చెప్పారు. 'నేను నా వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలనుకుంటున్నాను. ముందుగా ప్రతి అభిమానికీ హృదయపూర్వక క్షమాపణలు. ఎవరినీ బాధపెట్టడం నా ఉద్దేశం కాదు. స్టేజ్‌పై మాట్లాడినప్పుడు కొన్నిసార్లు మనం అనుకున్న విధంగా మాటలు బయటకు రావు. నేను మాట్లాడినది తప్పుగా అర్థం చేసుకున్నందుకు చింతిస్తున్నాను. నాకు ఎన్టీఆర్ గారి పట్ల, ఆయన అభిమానుల పట్ల అపారమైన గౌరవం ఉంది. నేను ఆయనను ఉద్దేశించి ఈ మాటలు చెప్పలేదు' అంటూ ఆయన మాటలు ప్రభాస్ కటౌట్ గొప్పతనాన్ని చూపించడానికి మాత్రమే అని క్లారిటీ ఇచ్చారు. ఇకనైనా ఈ వివాదం ముగిసిపోతుందో చూడాలి మరి!

అందానికి కేరాఫ్ అడ్రస్.. ఏమాత్రం తగ్గని క్రేజ్

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు చక్రం తిప్పిన హీరోయిన్లలో ఛార్మీ కౌర్ ఒకరు. ఒకప్పుడు బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించిన ఛార్మీ.. ఇప్పుడు నిర్మాతగా బిజీగా ఉంటుంది. డైరెక్టర్ పూరితో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పలు చిత్రాలు నిర్మిస్తుంది. కథానాయికగా సినిమాలు చేయకపోయినా ఏమాత్రం తగ్గని అందంతో మెస్మరైజ్ చేస్తుంది.టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు చక్రం తిప్పిన హీరోయిన్లలో ఛార్మీ కౌర్ ఒకరు. శ్రీఆంజనేయం, పౌర్ణమి, జ్యోతిలక్ష్మి, లక్ష్మి వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే ఈ బ్యూటీకి నెమ్మదిగా అవకా శాలు తగ్గిపోయాయి. దీంతో ఆడపాదడపా చిత్రా ల్లో నటించింది. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు చక్రం తిప్పిన హీరోయిన్లలో ఛార్మీ కౌర్ ఒకరు. శ్రీఆంజనేయం, పౌర్ణమి, జ్యోతిలక్ష్మి, లక్ష్మి వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే ఈ బ్యూటీకి నెమ్మదిగా అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఆడపాదడపా చిత్రాల్లో నటించింది.హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన ఛార్మీ.. ఇప్పుడు నిర్మాతగా కొనసాగు తుంది. డైరెక్టర్ పూరి జగన్నాథ్ తో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పలు సినిమాలు నిర్మిస్తుంది. ఇటీవలే లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలు నిర్మించగా.. అంతగా ఆకట్టుకోలేకపోయాయిహీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన ఛార్మీ.. ఇప్పుడు నిర్మాతగా కొనసాగుతుంది. డైరెక్టర్ పూరి జగన్నాథ్ తో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పలు సినిమాలు నిర్మిస్తుంది. ఇటీవలే లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలు నిర్మించగా.. అంతగా ఆకట్టుకోలేకపోయాయి.ఇదెలా ఉంటే.. ప్రస్తుతం నిర్మాతగా చాలా బిజీగా ఉంటున్న ఛార్మీ.. ఫిట్‌నెస్ విషయంలోనూ ఏమాత్రం తగ్గడం లేదు. అంటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం క్రేజీ పోస్టులు చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఆమె చేసిన పోస్ట్ అందరినీ ఆశ్చర్యపరుస్తుంది.ఆమె అన్ని కూడా సరైన క్వాంటిటీలోనే తీసుకుంటుంది. 114 గ్రాముల చేప, 52 గ్రాముల ఇడ్లీ, 24 గ్రాముల బ్రెడ్, ఒక కప్పు పన్నీరు, 250 గ్రాముల డ్రై ఫ్రూట్స్, 100 గ్రాముల రైస్ అంటూ ఇలా ఓ క్వాంటిటీలో ఫుడ్ తీసుకుంటుంది. ఆమె అన్ని కూడా సరైన క్వాంటిటీలోనే తీసుకుంటుంది. 114 గ్రాముల చేప, 52 గ్రాముల ఇడ్లీ, 24 గ్రాముల బ్రెడ్, ఒక కప్పు పన్నీరు, 250 గ్రాముల డ్రై ఫ్రూట్స్, 100 గ్రాముల రైస్ అంటూ ఇలా ఓ క్వాంటిటీలో ఫుడ్ తీసుకుంటుంది.ప్రస్తుతం ఛార్మీ బయట ప్రొడక్షన్ లో చేయడం లేదు. సినిమాల్లో నటించడం పూర్తిగా మానేసింది. పూరితో మాత్రమే ఛార్మీ అసోసియేట్ అయి ఉంటుంది. అలాగే ఇప్పుడు పూరిజగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబోలో వస్తున్న సినిమాను నిర్మిస్తుంది. ప్రస్తుతం ఛార్మీ బయట ప్రొడక్షన్ లో చేయడం లేదు. సినిమాల్లో నటించడం పూర్తిగా మానేసింది. పూరితో మాత్రమే ఛార్మీ అసోసియేట్ అయి ఉంటుంది. అలాగే ఇప్పుడు పూరిజగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబోలో వస్తున్న సినిమాను నిర్మిస్తుంది.

ఫ్యామిలీ వీక్ దెబ్బ బిగ్‌బాస్ టైటిల్ రేసులో కళ్యాణ్ తనూజకు ఊహించని షాక్.

బిగ్‌బాస్ సీజన్ 9.. మరికొన్ని రోజుల్లో ముగియనుంది. దీంతో ఇప్పుడు టైటిల్ విన్నర్ ఎవరనే ఉత్కంఠ నెలకొంది. మొదటి నుంచి టైటిల్ విజేత బిగ్‌బాస్ ముద్దుబిడ్డ తనూజ పేరు వినిపిస్తుండగా.. బయట సైతం ఆమె పేరు మారుమోగుతుంది. మొదటి నుంచి తనూజ పీఆర్ టీమ్ గట్టిగానే ప్రయత్నిస్తుంది. మరోవైపు సీరియల్ అభిమానులు సైతం తనూజకు సపోర్ట్ చేస్తుండడంతో ఆమెనే ఈసారి విన్నర్ అనే ప్రచారం మొదలైంది. అయితే తనూజకు నెగిటివిటీ కూడా ఎక్కువగానే ఉంది. ఆమెకు హోస్ట్ నాగార్జున.. బిగ్‌బాస్ టీమ్ మొత్తం సపోర్ట్ చేస్తున్నారంటూ ముందు నుంచి వినిపిస్తున్న వాదన. సీజన్ ముగింపు దశకు చేరుకున్నప్పటికీ ఇప్పటికీ తనూజ తప్పు చేసినా ప్రశ్నించినవారు లేరంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.ఇదిలా ఉంటే.. గతవారం హౌస్ లో ఫ్యామిలీ వీక్ ఎంతో భావోద్వేగంగా సాగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కళ్యాణ్, డీమాన్ ఫ్యామిలీలతోపాటు భరణి కూతురు రావడం ఆ వీక్ మొత్తానికి హైలెట్ అయ్యింది. ఇదిలా ఉంటే.. బిగ్‌బాస్ 12వ వారం నామినేషన్స్ మరింత హీట్ గా సాగిన సంగతి తెలిసిందే. కళ్యాణ్, డీమాన్, సంజన ముగ్గురికి రెడ్ కార్డ్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇదంతా పక్కన పెడితే.. ఈ వారం ఓటింగ్ ఉత్కంఠ రేపుతుంది. టైటిల్ విన్నర్ రేసులో కళ్యాణ్, తనూజ నువ్వా నేనా అని పోటీపడుతున్నారు.వీరిద్దరి మధ్య గట్టిపోటీ నెలకొంది. తనూజ, కళ్యాణ్ ఇద్దరికీ 35 శాతం ఓటింగ్ వస్తుంది. మొన్నటివరకు అత్యధిక ఓటింగ్ తో తనూజ టాప్ లో ఉంటగా.. ఇప్పుడు మాత్రం కళ్యాణ్ దూసుకొచ్చాడు. ఇద్దరి మధ్య వ్యత్యాసం ఒకటి రెండు శాతమే ఉంటుంది. దీంతో వీరిద్దరిలోనే విన్నర్ ఒకరు ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇక ఆ తర్వాతఇమ్మూ, భరణి, సుమన్ శెట్టికి ఓటింగ్ వచ్చినట్లు తెలుస్తోంది. చివరగా రీతూ, సంజన, డీమాన్, దివ్యకు అతి తక్కువ ఓటింగ్ వచ్చినట్లు తెలుస్తోంది.

నాగ చైతన్య మాస్టర్ ప్లాన్

నాగ చైతన్య కెరీర్ ఇప్పటి వరకు మీడియం రేంజ్‌లోనే ఉంది.. ఎన్నిసార్లు ట్రై చేసినా ప్రమోషన్ మాత్రం రాలేదు. ఫస్ట్ టైమ్ తండేల్‌తో తను కూడా బిగ్ లీగ్‌లోకి వెళ్ళగలను.. ఆ సత్తా నాక్కూడా ఉందని చూపించారు చైతూ. అదే జోరు కంటిన్యూ చేస్తూ ఇప్పుడేకంగా ప్యాన్ ఇండియాను షేక్ చేసే పనిలో బిజీ అయ్యారు. దానికోసం మాస్టర్ ప్లాన్ వేసారు.. ఇంతకీ ఏంటది..? 16 ఏళ్ళ కింద జోష్ సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన నాగ చైతన్య.. ఇప్పటి వరకు 23 సినిమాలు చేసారు. ఇన్నేళ్ళలో ఎన్నో విజయాలు అందుకున్నారు.. ఫ్లాపులు కూడా ఇచ్చారు. కానీ ఈయన మాత్రం ఇంకా మిడ్ రేంజ్‌లో మిగిలిపోయారు. స్టార్ లీగ్‌లోకి ఎంట్రీ కోసం వచ్చింది ఈయనకు. మధ్య మధ్యలో మాస్ సినిమాలతో తడాఖా చూపించినా.. ఎక్కువగా చైతూకు ఇమేజ్ తెచ్చిపెట్టింది రొమాంటిక్ సినిమాలే. ఇక మొన్నొచ్చిన తండేల్ సినిమాతో కెరీర్‌లో ఫస్ట్ టైమ్ 100 కోట్ల మార్క్ అందుకున్నారు చైతూ. ఈ సినిమా కూడా లవ్ స్టోరీనే అయినా..

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com